

## వడ్డీ లేని రుణాలను ఏకకాలంలో పంపిణీ చేయాలి


రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

2వ పేజీలో..


# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 25, నవంబర్ 2025 16 పేజీలు




# గ్రామాల్లో ఎన్నికల వేడి

**స్థానిక సందడి ఆరంభం**

**రిజర్వేషన్ల ఖరారుతో వేడెక్కిన రాజకీయాలు**

**సర్పంచ్, వార్డు సభ్యుల ఎంపికపై రాజకీయ పక్షాల్లో చర్చలు**

**అభ్యర్థుల ఎంపికపై ఫోకస్ ఒంటరి పోరుకు సిద్ధమవుతున్న రాజకీయ పక్షాలు**

**ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట) :** గ్రామ పంచాయతీల రిజర్వేషన్ల లెక్క తేలడంతో గ్రామాల్లో స్థానిక సందడి ఆరంభమైంది. నలుగురు కూడిన చోట రాజకీయపరమైన చర్చలు కొనసాగుతున్నాయి. సర్పంచి అభ్యర్థి ఎవరు అంటూ చర్చలు జరుగుతున్నాయి. వార్డు సభ్యుల ఎంపిక విషయంలో రాజకీయ పక్షాలు ఫోకస్ పెట్టాయి. పార్టీ రహిత ఎన్నికలు అయినప్పటికీ పార్టీల జోక్యం అనివార్యం. పార్టీ పరంగానే అభ్యర్థులను ఎంపిక చేసి పోటీలోకి దింపటం సర్వసాధారణం. ప్రతిసారి ఎన్నికల్లో ఈ రకమైన పరిస్థితి జరుగుతూనే ఉంది. గెలిచిన తర్వాత తమ పార్టీ నుండి ఇంతమంది సర్పంచి అభ్యర్థులు, వార్డు సభ్యుల అభ్యర్థులు గెలుపొందారని రాజకీయ పక్షాల నాయకులు లెక్కలు వేసుకుంటారు.

గ్రామపంచాయతీ ఎన్నికల్లో మెజార్టీ సర్పంచి స్థానాలు వార్డు సభ్యుల స్థానాలు కైవసం చేసుకున్న పార్టీ తమదే ఆధిపత్యం అని దంకాబజాయించి చెబుతుంటారు. దీంతో పార్టీల ప్రమేయము తప్పని పరిస్థితి అయింది. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలు ఆదేశాల మేరకు మాత్రం పార్టీలకు

2 లో..



2 లో..

### స్థానిక సంస్థల ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని..

# పర్యవేక్షించాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ, ప్రభాతవార్త, నవంబర్ 24 :** స్థానిక సంస్థల ఎన్నికలను మండల ప్రత్యేక అధికారులు ప్రతిష్టాత్మకంగా తీసుకొని పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో (70) మంది నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

ప్రజా ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా అధికారులతో వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్షిస్తూ జిల్లా అధికారులందరూ తప్పనిసరిగా ప్రజావాణి కార్యక్రమానికి నిర్దేశించిన సమయంలోగా తప్పనిసరిగా హాజరు కావాలని ఆదేశించారు. ఇకపై అన్ని ప్రభుత్వ కార్యాలయాలను తాను ర్యాండంగా తనిఖీ చేస్తానన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులకు








2వ పేజీలో..

# తేలిన రిజర్వేషన్ల లెక్క

**రిజర్వేషన్లను ఖరారు చేస్తూ గెజిట్ నోటిఫికేషన్ జారీ**

**గణనీయంగా తగ్గిపోయిన బీసీ స్థానాలు**

**ఆశావాహుల ఆశలు తారుమారు**

**రొటేషన్ పద్ధతిలో బీసీ రిజర్వేషన్ల కేటాయింపు**

**రేపటి హైకోర్టు నిర్ణయంపై అందరి దృష్టి**

**యాదాద్రి భువనగిరి బ్యూరో, ప్రభాతవార్త:**
స్థానిక సంస్థల నిర్వహణలో నెలకొన్న రిజర్వేషన్ల ఉత్కంఠతకు తరలించుతూ జిల్లా అధికారులు గెజిట్ నోటిఫికేషన్ జారీ చేశారు. సెప్టెంబర్ చివరి వారంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తూ జారీచేసిన ఎన్నికల రిజర్వేషన్లు జిల్లాలో గతంలో కంటే గణనీయంగా బీసీ సామాజిక వర్గాలకు సముచితస్థానం లభించింది . ప్రభుత్వం జారీ చేసిన జీవము హైకోర్టు న్యాయస్థానం కొట్టివేయడంతో తిరిగి 50 శాతం లోపు రిజర్వేషన్లు అమలు చేస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో ఎంఎస్

## గ్రామాల్లో ఎన్నికల వేడీ

**(మొదటి పేజీ తరువాయి..)**

అతీతంగా గ్రామపంచాయతీ ఎన్నికలు జరుగుతాయి. రిజర్వేషన్లు తేలడంతో గ్రామాల్లో రాజకీయ వేడి రోజు రోజుకు పుంజుకుంటుంది. సూర్యాపేట జిల్లాలో 486 గ్రామపంచాయతీలు 4388 వార్డులు ఉన్నాయి. వీటన్నింటికీ రిజర్వేషన్లు ఖరారు చేశారు. అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. జిల్లాలో 486 గ్రామ పంచాయతీలు ఉండగా ఎస్టీలకు 111 స్థానాలు ఎస్సీలకు 91 బీసీలకు 68 జనరల్ కేటగిరీకి 216 స్థానాలు కేటాయించారు. ఇందులోనే మహిళలకు 25 స్థానాలు కల్పిస్తూ రిజర్వేషన్ ఖరారు చేశారు. 42 శాతం రిజర్వేషన్లు అమలు కాకపోవడంతో బీసీల రిజర్వేషన్లు తగ్గాయి. ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లలో మార్పు లేదు. జిల్లాలో బీసీలకు 68 స్థానాలు కేటాయించారు. ఎస్సీలకు ఆరు స్థానాలు తగ్గగా జనరల్ కు 14 స్థానాలు పెరిగాయి. ఈసారి జిల్లాలోని చివ్వెంలా, పాలకీడు మండలాలలో బీసీలకు ఒక్క సీటు కూడా కేటాయించలేదు. హుజూర్నగర్, నడిగూడెం మండలాల్లో ఎస్టీలకు ఒక్క స్థానం రిజర్వేషన్ల లో దక్కకపోవడం గమనించదగ్గ విషయం. గతంతో పోలిస్తే ఈసారి బీసీలకు మూడు స్థానాలు పెరగగా ఎస్సీలకు ఆరు స్థానాలు తగ్గాయి. జనరల్ కేటగిరీకి 14 స్థానాలు పెరిగాయి. 22!! బీసీలకు కేటాయించగా కోదాడ నియోజకవర్గం లో 18 శాతం సీట్లు హుజూర్ నగర్ నియోజకవర్గంలో 14!! సీట్లు మాత్రమే రిజర్వేషన్ చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయలేదని పలువురు బిసి నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ బీసీలకు మోసం చేసిందని అంటున్నారు. మఠంపల్లి మండలంలో 29 గ్రామపంచాయతీలకు కేవలం రెండు స్థానాల్లో మాత్రమే బీసీలకు అవకాశం కల్పించారు. దీంతో బీసీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇక రాజకీయ పక్షాలు అభ్యర్థుల ఎంపికలో తలమునకులయ్యారు. సోమవారము రిజర్వేషన్లకు సంబంధించి గేజిట్లు పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కార్యాలయానికి చేరాయి. అధికారికంగా రిజర్వేషన్లు ప్రకటించాల్సి ఉంది. రిజర్వేషన్లు తేలడంతో గ్రామాల్లో రాజకీయ పక్షాల నాయకులు అభ్యర్థుల ఎంపికలో తలమునకులయ్యారు. గ్రామాలలో పార్టీ పరంగా సమావేశాలను ఏర్పాటు చేసుకొని అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎంపిక చేసుకొని పోటీకి దిగనున్నారు. ఆయా పార్టీల నియోజకవర్గ ఇన్చార్జిలు, మండల పార్టీ అధ్యక్షులు సమక్షంలో అభ్యర్థుల ఎంపిక చేయనున్నారు. ఒంటరిగానే ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నారు. కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి, బిజెపి పార్టీలు మాత్రం ఒంటరిగానే పోటీకి సిద్ధమవుతున్నారు. వామపక్షాల పార్టీల నాయకులు మాత్రం పార్టీ బలంగా ఉన్న గ్రామాలలో అభ్యర్థులను పోటీకి నిలబెట్టి మిగిలిన గ్రామాల్లో తమతో కలిసొచ్చే పార్టీకి మద్దతు తెలిపేందుకు యోచిస్తుంది. సహజంగా వామపక్షాలు కాంగ్రెస్ కు మద్దతు తెలిపే అవకాశాలు మెండుగా ఉన్నాయి. పార్లమెంటు, శాసనసభ ఎన్నికలలో కూడా వామపక్షాలు కాంగ్రెస్ పార్టీకే మద్దతు ఇచ్చిన సంగతి తెలిసిందే. ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేసిన సంక్షేమ పథకాలను గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేసి గెలిచేందుకు కాంగ్రెస్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుంది. బిజెపి, భారత రాష్ట్ర సమితి పార్టీల నాయకులు మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించి ఎన్నికల్లో అధిపత్యాన్ని పొందేందుకు ప్రయత్నిస్తున్నాయి. గట్టి పోటీ ఇచ్చేందుకు సిద్ధమవుతున్నాయి.

## తేలిన రిజర్వేషన్ల లెక్క

**(మొదటి పేజీ తరువాయి..)**

నెంబర్ 46 ప్రకారము గతంలో నిర్వహించిన పాత రిజర్వేషన్లు మేరకు రిజర్వేషన్లను కేటాయిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గతంలో ఎన్నడు లేని విధంగా బీసీ సామాజిక వర్గాలకు బీసీ జనాభా లెక్కల మేరకు రొటేషన్ పద్ధతిలో ఎన్నికల నిర్వహణలో భాగంగా రిజర్వేషన్లను ఖరారు చేసింది. 2024లో చేపట్టిన సిపెక్ట్ సర్వే మేరకు బీసీలకు రిజర్వేషన్లను అమలు చేసేలా అడుగులు వేసినప్పటికీ నేటికీ గ్రామాల వారిగా బీసీ జనాభా ఎంత మంది ఉందో అధికారికంగా వెల్లడించకపోవడంతో స్థానికంగా కొంత గందరగోళం నెలకొన్నది. గతంలో బీసీ రిజర్వేషన్లు ఓటర్ల సంఖ్య కనుగుణంగా కేటాయిస్తే ప్రస్తుత మాత్రం సి పెక్ సర్వే ఆధారంగా రిజర్వేషన్లు కేటాయించడం జరిగి నట్లు అధికార వర్గాలు స్పష్టత ఇచ్చారు. ఇదిలా ఉంటే ఎస్సీ ,ఎస్టీలకు 2011 జనాభా లెక్కల మేరకు రిజర్వేషన్లను అమలు చేస్తే వార్డు సభ్యుల రిజర్వేషన్ల అమల్లో మాత్రం 2024లో నిర్వహించిన సిపెక్ సర్వే నే ప్రామాణికంగా తీసుకొని రిజర్వేషన్లను అమలు చేయడంతో కొంత గందరగోళం క్షేత్రస్థాయిలో నెలకొన్నది.

ఒకే సామాజిక రిజర్వేషన్లల్లో ద్వంద విధానాలను అమలు చేయాల్సి న పరిస్థితి నెలకొనడంతో తీవ్ర చర్చనీయాంశంగా ప్రస్తుతం జిల్లాలో నెలకొన్నది.

### అందరి దృష్టి రేపటి హైకోర్టు నిర్ణయం వైపే...

రిజర్వేషన్ల లెక్కను సవాల్ చేస్తూ ఇప్పటికే పలు రిట్లు దాఖలయ్యాయి. రేపటి హైకోర్టు విచారణపై రాష్ట్రవ్యాప్తంగా అన్ని వర్గాల ఆశావాహుల దృష్టి నిలిచింది. సవరణకు అవకాశం ఉన్నదా?లేదా ఇదే తుది రూపమా?అనే అంశంపై ఉత్కంఠ నెలకొంది. ప్రస్తుతం కేటాయించిన రిజర్వేషన్లు చట్టబద్ధంగా లేవంటూ బీసీ సామాజిక వర్గాలకు చెందిన ప్రతినిధులు హైకోర్టులో పెల్లి చేసే అవకాశాలు లేకపోలేదు. ప్రస్తుతం కేటాయించిన బీసీ డెడికేషన్ కమిషన్ లెక్కలను బహిరంగంగా వెల్లడించకుండా సదరు సర్వే లెక్కలనే ప్రామాణికంగా తీసుకొని రిజర్వేషన్లు అమలు చేయడం జరిగిందని అధికారులు నోటిఫికేషన్ జారీ చేయడంతో బీసీ సామాజిక వర్గానికి చెందిన ప్రతినిధులు రేపు న్యాయస్థానంలో సవాల్ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

### తుది రిజర్వేషన్ లెక్కల ఇలా...

ప్రభుత్వం విడుదల చేసిన గెజిట్ ప్రకారం యాదాద్రి భువనగిరి జిల్లాలోని మొత్తం స్థానాల వారీగా రిజర్వేషన్ వివరాలు ఇలా ఉన్నాయి:100 శాతం ఎస్టీ గ్రామపంచాయతీల కింద 36 స్థానాలు,ఎస్టీ సామాజిక వర్గాలకు 13 స్థానాలు,ఎస్సీ సామాజిక వర్గాలకు 74 స్థానాలు,బీసీ సామాజిక వర్గానికి 105 స్థానాలు,జనరల్ కోట కింద 199 స్థానాల చొప్పున రిజర్వేషన్లను అమలు చేస్తూ అధికారులు గెజిట్ నోటిఫికేషన్ జారీ చేశారు. ఇది ఇలా ఉంటే యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని అడ్డగూడూరు మండలంలో 17 గ్రామ పంచాయతీలు ఉంటే అందులో ఎస్సీలకు నాలుగు కేటాయిస్తే రెండు మహిళలకు, రెండు పురుషులకు ,బీసీలకు నాలుగు స్థానాలు రిజర్వ్ చేస్తే అందులో రెండు స్థానాలు స్త్రీలకు, రెండు పురుషులకు, తోమ్మి ది స్థానాలు జనరల్ కేటగిరీకి రిజర్వ్ అవుతే అందులో 4 మహిళలకు, 5 పురుషులకు కేటాయించారు. ఆలేరు మండలంలో 16 గ్రామ పంచాయతీలు ఉంటే అందులో ఎస్సీలకు నాలుగు స్థానాలు కేటాయిస్తే అందులో రెండు మహిళలకు, రెండు పురుషులకు, బీసీలకు మూడు స్థానాలు కేటాయిస్తే అందులో ఒకటి మహిళలకు ,రెండు పురుషులకు ,ఇతరులకు 8 స్థానాలు కేటాయిస్తే అందులో నాలుగు మహిళలకు, 4 పురుషులకు, అదే ఆత్మకూరు మండలంలో 23 గ్రామ పంచాయతీలు ఉండగా అందులో ఎస్సీలకు నాలుగు కేటాయిస్తే అందులో రెండు మహిళలకు ,రెండు పురుషులకు, అదే బీసీలకు ఏడు స్థానాలు రిజర్వ్ చేస్తే అందులో మూడు స్థానాలు స్త్రీలకు ,నాలుగు స్థానాలు పురుషులకు, ఇతరులకు 12 స్థానాలు కేటాయిస్తే అందులో ఆరు స్థానాలు మహిళలకు ,ఆరు స్థానాలు పురుషులకు, భువనగిరి మండలంలో 34 గ్రామ పంచాయతీలు ఉంటే అందులో రెండు ఎస్టీల కేటాయిస్తే ఒకటి మహిళలకు, ఒకటి పురుషులకు, ఎస్సీ సామాజిక వర్గానికి ఆరు స్థానాలు రిజర్వేషన్ కేటాయిస్తే అందులో 3 మహిళలకు, మూడు పురుషులకు, బీసీలకు తొమ్మిది స్థానాలు కేటాయిస్తే అందులో నాలుగు మహిళలకు, ఐదు పురుషులకు, ఇతరులకు 17 స్థానాలు కేటాయిస్తే అందులో మహిళలకు 8, పురుషులకు 9 బీబీనగర్ మండలంలో 34 గ్రామ పంచాయతీలు ఉంటే అందులో 100 శాతం ఎస్టీలు కలిగిన గ్రామ పంచాయతీలకు ఆరు రిజర్వ్ చేస్తే అందులో మూడు మహిళలకు, మూడు పురుషులకు, ఎస్సీలకు ఐదు స్థానాలు కేటాయిస్తే అందులో రెండు మహిళలకు, మూడు పురుషులకు, బీసీలకు ఎనిమిది స్థానాలు కేటాయిస్తే అందులో నాలుగు మహిళలకు, నాలుగు పురుషులకు ,జనరల్ కేటగిరికి 14 కేటాయిస్తే అందులో 7 మహిళలకు, 7 పురుషులకు, బొమ్మలరామారం మండలంలో 36 గ్రామ పంచాయతీలు ఉంటే అందులో 100శాతం ఎస్టి గ్రామాల కింద ఏడు గ్రామాలను కేటాయిస్తే అందులో 3 మహిళలకు ,4 పురుషులకు ,ఎస్టీ సామాజిక వర్గం కోట కింద నాలుగు స్థానాలు రిజర్వ్ చేస్తే అందులో రెండు మహిళలకు ,రెండు పురుషులకు, ఎస్సీలకు ఐదు స్థానాలు రిజర్వ్ చేస్తే అందులో రెండు స్థానాలు మహిళలకు 10 సీట్లు జన రల్ కేటగిరికి రిజర్వ్ చేస్తే అందులో మహిళలు ఐదు, పురుషులకు ఐదు, మోత్కూర్ మండ లంలో 10 గ్రామ పంచాయతీలు ఉంటే అందు లో ఎస్సీలకు మూడు కేటాయిస్తే అందులో ఒకటి మహిళలకు, 3 పురుషులకు, మూడు బీసీల కేటాయిస్తే అందులో ఒకటి మహిళలకు రెండు పురుషులకు, ఎస్సీలకు మూడు కేటాయిస్తే అందులో ఒకటి మహిళలకు, రెండు పురుషులకు , బీసీలకు 6 స్థానాలు కేటాయిస్తే అందులో మూడు మహిళలకు, మూడు పురుషులకు, జనరల్ కు 12 స్థానాలు కేటాయిస్తే అందులో ఆరు మహిళలకు, ఆరు పురుషులకు, యాదగిరిగుట్ట మండలంలో 23 గ్రామ పంచాయతీలు ఉంటే అందులో 100 శాతంఎస్టి గ్రామపంచాయతీ కింద ఒక స్థానాన్ని కేటాయించారు. జనరల్ కేటగిరికి 12 కేటాయిస్తే అందులో ఆరు మహిళలకు, ఆరు పురుషులకు, వలిగొండ మండలంలో 37 గ్రామపంచాయతీలు ఉంటే అందులో ఎస్సీలకు ఏడు స్థానాలు కేటాయిస్తే అందులో 3 మహిళలకు, నాలుగు పురుషులకు, బీసీలకు 11 స్థానాలు కేటాయిస్తే ఐదు మహిళలకు, ఆరు పురుషులకు, 19 స్థానాలు జనరల్ కేటగిరీ కేటాయిస్తే అందులో 9 మహిళలకు, 10 పురుషులకు చొప్పున కేటాయింపులు చేశారు.

### ఓటు హక్కు వినియోగించుకోనున్న ఐదు లక్షల 32వేల,240 మంది ఓటర్లు..

త్వరలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో యాదాద్రి భువనగిరి జిల్లాలో ఐదు లక్షల 32వేల240 మంది ఓటర్లు ఓటు హక్కునువినియోగించుకోనున్నారు. అందులో రెండు లక్షల 64వేల634 మంది పురుషులు ,2లక్షల67వేల 604 మహిళా ఓటర్లు, ఇద్దరు ఇతరులు ఓటు హక్కును వినియోగించు కోనున్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని పర్యవేక్షించాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

మినహాయింపు ఉండదని, ఒకవేళ అత్యవసరమైతే ముందుగానే అనుమతి తీసుకోవాలని చెప్పారు. మండలాల ప్రత్యేక అధికారులు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను ప్రత్యేకంగా తీసుకోవాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా పర్యవేక్షణ చేయాలని, అవసరమైతే ఎంపీడీవో కార్యాలయంలో కూర్చొని ఎన్నికలు సవ్యంగా జరిగేలా పర్యవేక్షించాలని ఆదేశించారు. అలాగే స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్, ఆర్డీవోలు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. కాగా ఈ సోమవారం మొత్తం (70) ఫిర్యాదులు రాగా,జిల్లా అధికారులకు (39) రెవెన్యూ శాఖకి( 31 )వచ్చాయి. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్ ,రెవెన్యూ అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, ఆర్డీవోలు వై.అశోక్ రెడ్డి, రమణారెడ్డి, శ్రీదేవి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్మికుల బీమా పెంపు పై రూపొందించిన గోడపత్రికను ఆవిష్కరించారు.జిల్లా కార్మిక శాఖ అధికారి ,తదితరులు పాల్గొన్నారు.

## వడ్డీ లేని రుణాలను ఏకకాలంలో పంపిణీ చేయాలి

### రాష్ట్ర డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:



మంగళవారం ,బుధవారం రాష్ట్రవ్యాప్తంగా వడ్డీ లేని రుణాల పంపిణీని ఏకకాలంలో నిర్వహించాలని ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క ప్రకటించారు.మంత్రి సీతక్క, ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్, ఇతర అధికారులతో సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్ లతో హైదరాబాద్ నుండి డిప్యూటీ సీఎంవీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారుఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలలో ఘనంగా ఏర్పాట్లు చేయాలని, మంత్రులు ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకుని వారికి ముందుగానే సమాచారం అందించాలని ఆయన ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు , సెర్ప్ సీఈ ఓదివ్య దేవరాజన్‌లను ఆదేశించారు.ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో జరుగుతున్న వడ్డీ లేని రుణ పంపిణీ కార్యక్రమానికి మండల సమాఖ్యలు, గ్రామ సమాఖ్యల నాయకులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన ఆదేశించారు..వడ్డీ లేని రుణ కార్యక్రమాన్ని ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే దానిని పెద్ద ఎత్తున పునరుద్ధరించిందని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. దీని వల్ల రాష్ట్రవ్యాప్తంగా మహిళల్లో ఆత్మవిశ్వాసం, ధైర్యాన్ని తెచ్చిపెట్టిందని ఆయన అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా స్వయం సహాయక సంఘాల సభ్యులకు రెండు, మూడు దశల్లో వడ్డీ లేని రుణాలు ఇప్పటికే పంపిణీ చేశామని, 25, 26వ తేదీల్లో మహిళా సంఘాలకు పెద్ద ఎత్తున రుణాలు పంపిణీ చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్లు చీరల పంపిణీ కార్యక్రమాన్ని అద్భుతంగా అమలు చేసినందుకు డిప్యూటీ సీఎం ప్రశంసలు వ్యక్తం చేశారు. ప్రతి మండలం నుండి తమకు సానుకూల నివేదికలు వచ్చాయని ఆయన అన్నారు.ఆకర్షణీయమైన డిజైన్లతో కూడిన అధిక నాణ్యత గల చీరలు లభించడం పట్ల మహిళలు ఎంతో సంతోషం వ్యక్తం చేశారన్నారుప్రత్యేక శ్రద్ధ, సమన్వయంతో ప్రతి గ్రామానికి ఇందిరమ్మ చీరలను విజయవంతంగా పంపిణీ చేసినందుకు అన్ని జిల్లా కలెక్టర్లను అభినందించారు.వీసీ అనంతరం జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో 12811 స్వయం సహాయక సంఘాల మహిళలకు 18.03 కోట్ల రూపాయలు మార్చి, 2025 వరకు వడ్డీ లేని రుణాలు విడుదల చేయడం జరిగిందని తెలిపారు. రేపు భువనగిరి, ఆలేరు, నియోజకవర్గాలలో స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాల చెక్కుల ను నియోజకవర్గాల ఎమ్మెల్యేల చేతుల మీద పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఫార్మా రంగంలో అవకాశాలు అందిపుచ్చుకొని ఎదగాలి

**రిటైర్డ్ ప్రొఫెసర్ ఆచార్య రఘురాం రావు.**

**నార్కెట్పల్లి ప్రభాతవార్త నవంబర్ 23** ఫార్మా రంగంలో విస్తృతంగా వస్తున్న అవకాశాలను అందిపుచ్చుకొని ఎదగడానికి నైపుణ్యాలను పెంచుకోవాలని రిటైర్డ్ ప్రొఫెసర్ ఆచార్య రఘురాం రావు అన్నారు. మహాత్మా గాంధీ విశ్వ విద్యాలయం రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఎంఎస్ఎన్ లేబరేటరీ హైదరాబాదు వారి సహకారంతో మన్నే అచ్చిరెడ్డి మెమోరియల్ లెక్చర్ ను నిర్వహించారు. ఎన్ఎస్ఎన్ లేబరేటరీ ఆర్థిక సహకారంతో ఏర్పాటైన బిజినెస్ చైర్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా ఎంఎస్ఎన్ లేబరేటరీ వ్యవస్థాపకుల కుటుంబ సభ్యుల పేరున మన్నే అచ్చిరెడ్డి స్మారక ఉపన్యాసాన్ని నిర్వ హించడం పరిపాటి. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకతీయ విశ్వ విద్యా లయ పూర్వ ఆచార్యులు, నైపర్ మొహాలీ పూర్వ సంచాలకులు ఆచార్య రఘురాం రావు ముఖ్యఅతిథిగా విచ్చేసి మెడికల్ కెమిస్ట్రీ యొక్క ప్రాము ఖ్యత పై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశం ప్రపంచ ఫార్మా రంగానికి అపూర్వమైన శాస్త్రీయ బహుమానాలను



అందించిన విషయాన్ని గుర్తు చేస్తూ, హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఫార్మ రంగం వృద్ధి మంచి అవకాశాలను కల్పిస్తుంది అన్నారు. విద్యార్థులు కు ఫార్మారంగ పరిశోధనలో మంచి అవకాశాలున్నట్లు తెలిపారు. ఎమ్మెస్ ఎన్ బిజినెస్ చైర్ చైర్ పర్సన్ ఆచార్య వసంత అధ్యక్షతన జరిగిన కార్య క్రమంలో ప్రిన్సిపాల్ డా కె ప్రేమ్ సాగర్, కన్వీనర్ డా వై ప్రశాంతి, విభాగ అధిపతి డా జ్యోతి అధ్యాపకులు డా కళ్యాణి, డా అభిలాష, డా శ్రీధర్ రావు, మహతి, పరిమళ, డా శంకరాచారి, అమరేందర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ సమైక్యత శిబిరానికి వాలంటీర్ల ఎంపిక

**నార్కెట్పల్లి ప్రభాతవార్త నవంబర్ 23**



ఎన్ ఎస్ ఎస్ జాతీయ సమైక్యతా శిబిరానికి వాలంటీర్ల ఎంపిక ఎంజి యూలో నిర్వహించారు. భారత ప్రభుత్వ క్రీడలు యువజనుల సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో డిసెంబర్ 22 నుండి 28 2025 వరకు ఎంఎల్ఆర్ ఇన్స్టిట్యూట్ కుత్బుల్లాపూర్ హైదరాబాద్ లో నిర్వహించే జాతీయ సమైక్యత శిబిరం 2025కు ఉమ్మడి జిల్లా నుంచి అర్హులైన వాలంటీర్లను సోమవారం ఎంపిక చేశారు. ప్రతిభ చూపిన వారికి భాషా పరిజ్ఞానం,కమ్యూనికేషన్స్ స్కిల్స్,సాంస్కృతిక అంశాల్లో ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మద్దిలేటి మాట్లాడుతూ ఎంపికైన వాలంటీర్ల పురుషుల విభాగంలో ఎన్ మురారి యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల మహాత్మా గాంధీ యూనివర్సిటీ, కే జగన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల చండూరు, మహిళా విభాగంలో ఎం. మానస కేవీఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నడిగూడెం, చవ్వ యూన్సీ ప్రభుత్వ జూనియర్ కళాశాల గర్ల్స్ దేవరకొండ ఉన్నారని తెలిపారు. ఎంపికైన విద్యార్థులను యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్, యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అల్వాల రవి,ఓ ఎస్ డి టు విసి ప్రొఫెసర్ కొప్పుల అంజిరెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో పి ఓ లు శ్రీనివాస్,చాంద్ పాషా, ఆనంద్ ,కవిత,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు మరియు ఎన్ఎస్ఎస్ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ హరికిషన్ తదితరులుపాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైకిళ్లు,బ్యాగుల పంపిణీ

**దాతృత్వం చాటుకున్న చిక్కు శేఖర్ కుటుంబం**



**కట్టంగూర్, నవంబర్ 24, ప్రభాతవార్త,** మండలంలోని ఈదులూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ ఆధ్వర్యంలో చిక్కు రంగయ్య జ్ఞాపకార్థం 4 సైకిళ్లను, 70 బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు చిక్కు



శేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించేందుకు లయన్స్ క్లబ్ కృషి చేస్తుందని తెలిపారు. విద్యార్థులకు ఆర్.ఓ. ప్లాంట్ ద్వారా మంచినీరు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం నర్సి రెడ్డి, మాజీ సర్పంచ్ అయితగోని నారాయణ, మాజీ ఎంపీటీసీ తవిడబోయిన భవాని, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చిక్కు శేఖర్, ఉపాధ్యక్షులు రెడ్డిపల్లి సాగర్, కల్లూరు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి గుడిపాటి శివప్రసాద్, ట్రెజరర్ పోగుల రాములు, క్లబ్ సభ్యులు తవిడ బోయిన వెంకట్ నరసయ్య, గోశిక ఉమాపతి, బొడ్డుపల్లి వెంకన్న, బజ్జూరి యాదయ్య, మంగదుడ్ల శ్రీనివాస్, జిల్లా ఉపేందర్, చిక్కు విజయ్, ఉపాధ్యాయులు ఉన్నారు.

## పి డి ఎస్ యు ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో మెంబర్షిప్ డ్రైవ్

**నార్కెట్పల్లి ప్రభాతవార్త నవంబర్ 23**

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాలలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ( పి డి ఎస్ యు ) ఆధ్వర్యంలో సోమవారం విశ్వవిద్యాలయంలో మెంబర్షిప్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు హర్షవర్ధన్, మధు మాట్లాడుతూ, విద్యార్థులు కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా, సమాజంపై అవగాహన, బాధ్యతాభావం, క్రమశిక్షణ కలిగి ఉండాలని చెప్పారు. నేటి పరిస్థితుల్లో విద్యార్థుల సమస్యలు పెరుగుతున్నప్పటికీ, ప్రభుత్వాలు వాటిని పట్టించుకోకపోవడం విచారణీయమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యా విధానాలు విద్యార్థుల హక్కులను ఎలా కాలరాస్తున్నాయో ఉదాహరణలతో వివరించారు. యూనివర్సిటీలో ఉన్న ప్రాథమిక సదుపాయాల లోపాలు,హాస్టల్ సమస్యలు,లైబ్రరీలో పుస్తకాల కొరత,తరగతి గదుల లోపాలు, రవాణా ఇబ్బందులు, ఫీజుల పెంపుతో విద్యార్థులపై పడుతున్న ఆర్థిక భారం,ఇలాంటి అనేక అంశాలను విద్యార్థుల ముందుంచి అవగాహన కల్పించారు. అలాగే విద్యార్థి ఉద్యమా లు ఎందుకు అవసరం? విద్యార్థి సంఘాలు ఎందుకు ఉండాలి? అనే విషయాలను కూడా స్పష్టంగా వివరించారు. చరిత్రవరంగా విద్యార్థి పోరాటాల వల్లనే విద్యా రంగంలో పెద్ద మార్పులు వచ్చాయని, నేటి తరంలో కూడా విద్యార్థులు ఐక్యంగా ముందుకు రావాలని



పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు సునీల్, నరేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## మహిళా సాధికారతే ప్రజా పాలన ధ్యేయం

**డిండి, నవంబర్ 24, ప్రభాతవార్త,**



ప్రజా పాలనలో భాగంగా దేవరకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఆదేశానుసారం ప్రతాప్ నగర్ గ్రామ పంచాయతీలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జరుపుల లక్ష్మీతిరుపతి ఇందిరమ్మ చీరలను మహిళలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి శిరీష, సంఘ బంధం అధ్యక్షురాలు అలివేలు, విబికె, సీనియర్ నాయకులు మధుసూదన్ రెడ్డి, మహిళామణులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేష్ కు నివాళులర్పించిన రేగట్టే

**నార్కట్పల్లి ప్రభాతవార్త నవంబర్ 23**



మండలంలోని ఎనుగుల దోరి గ్రామానికి చెందిన గుండ్ల వెంకటేష్ అనారోగ్యంతో అకాల మరణం చెందారు. నల్గొండ జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ రేగటి మల్లికార్జున్రెడ్డి సోమవారం ఆయన మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో నార్కెట్పల్లి మాజీ ఎంపీటీసీ పుల్లెంల ముత్తయ్య, చెరువుగట్టు మాజీ సర్పంచ్ మల్ల బాలకృష్ణ,గ్రామ మాజీ సర్పంచ్ మహేశ్వరం సతీష్, కృష్ణ,నాయకులు,గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో.. ఆడ బిడ్డలకే ప్రాధాన్యం..

**చెరువుగట్టులో ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ**



**నార్కెట్పల్లి ప్రభాతవార్త నవంబర్ 23** ప్రజా ప్రభుత్వంలో ఆడబిడ్డలకే ప్రాధాన్యం ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట మేరకు వారి అభివృద్ధికి అనేక పథకాలను అమలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నారు. సోమవారం నార్కట్ పల్లి మండలం చెరువుగట్టు గ్రామంలో ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో చెరువుగట్టు కాంగ్రెస్ నాయకులు పాల్గొని మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చెరువుగట్టు దేవస్థానం మాజీ చైర్మన్ రేగట్టే రాజశేఖర్ రెడ్డి,మాజీ సర్పంచ్ నేతకాని కృష్ణయ్య,పిఏసిఎస్ డైరెక్టర్ గడుసు శశిధర్ రెడ్డి,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వారాల రమేష్,మండల కాంగ్రెస్ నాయకులు రేగట్టే నర్సింహా రెడ్డి,చీర లింగయ్య,మాజీ వార్డ్ సభ్యులు,కూకుట్ల ధనమ్మ చంద్రయ్య,కూకుట్ల అనురాధ గణేష్,గంట శేఖర్,కొండేటి వేణు,దేవి రెడ్డి,మధగోని శంకర్,దొడ్డి కుమార్,కూకుట్ల శ్రీకాంత్,కొమ్ము మహేష్ మరియు గ్రామ సెక్రటరీ నన్నూరి రవీందర్ రెడ్డి,సంఘ బంధం ఆఫీసర్స్,సంఘ బంధం లీడర్స్ గ్రామ మహిళలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలని మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలి



*మునగాల, నవంబర్ 24, ప్రభాతవార్త :*

రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమం కోసం ఏర్పాటుచేసిన ఉచిత చేప పిల్లల పంపిణీ పథకాన్ని మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలని కోదాడ శాసనసభ్యురాలు పద్మావతి రెడ్డి అన్నారు, సోమవారం మండల కేంద్రంలోని చెరువులో చేప పిల్లలను వదిలారు, తొలుత చెరువు గట్టునున్న పార్వతి గంగాధర స్వామి శివాలయంలో ఆమె ప్రత్యేక పూజలునిర్వహించారు, అనంతరంఆమె మాట్లాడుతూ చేతివృత్తులను నమ్ముకొని జీవిస్తున్న వృత్తిదారులకు తమ ప్రభుత్వం రాయితీపై అన్ని రకాలఅవకాశాల్ని కల్పిస్తున్నామన్నారు. మత్స్యకారులు ప్రభుత్వం అందిస్తున్న రాయితీ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా స్థిరపడాలని ఆమె ఆకాంక్షి ంచారు, ఈ కార్యక్రమంలో కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ, మండల ప్రత్యేక అధికారి శిరీష, తహసిల్దార్ సరిత ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల జయపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటయ్య, ఉప్పులరజిత జానకిరెడ్డి, పలువురు మత్స్యకారులు పాల్గొన్నారు.

## పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడం అభినందనీయం

*గట్టుప్పల్మర్రిగూడ ప్రభాతవార్త 24*



మండలం పరిధిలోని దామెరభీమనపల్లి ప్రాథమిక పాఠశాలను మర్రిగూడ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జటావత్ రూప్ సింగ్ సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలో వివిధ రికార్డులను పరిశీలించి, తరగతి గదులను సందర్శించి విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను అంచనా వేశారు. మధ్యాహ్న భోజనం నాణ్యతను కూడా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..36 మంది మాత్రమే ఉన్న ఈ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల సంఖ్యను 83కి పెంచడం ప్రశంసనీయమని అన్నారు. ముఖ్యంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉదావత్ లచ్చిరామ్, ఉపాధ్యాయులు మంజులత, శ్రీనివాస్, మీన మరియు వెంకట్ కుమార్ కృషి అభినందనీయమని పేర్కొన్నారు. తరువాత ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి పాఠశాల అభివృద్ధికి సంబంధించిన పలు సూచనలు చేశారు. ఈ సందర్శనలో సిఆర్పి కృష్ణ ఆయన వెంట ఉన్నారు.

## ఆదర్శ పాఠశాలలో అకాడమిక్ ప్యానల్ ఇన్స్పెక్షన్

*గట్టుప్పల్ మర్రిగూడ ప్రభాత వార*

మర్రిగూడ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలను అకాడమిక్ ప్యానల్ ఇన్స్పెక్షన్ టీమ్ సభ్యులు సందర్శించారు. చింతపల్లి ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ జమాల్ అస్రా తమ టీమ్ సభ్యులతో కలిసి వివిధ విషయాల ఉపాధ్యాయుల తరగతులను పర్యవేక్షి ంచారు. బోధనా విధానం, విద్యార్థుల నేర్చుకునే సామర్థ్యం, తరగతుల నిర్వహణపై సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల కృషిని, విద్యార్థుల ప్రతిభను ఇన్స్పెక్షన్ టీమ్ అభినందించింది. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఉయ్యాల వెంకటేశం, పాఠశాలకి చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## మహిళల సంక్షేమానికి పెద్దపీట



*నడిగూడెం, నవంబర్ 24, ప్రభాతవార్త:*

తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యత కల్పిస్తుందని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. సోమవారం నడిగూడెం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం లో ఇందిరా మహిళా శక్తి చీరలను మహిళలకు పంపిణీ చేశారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో 662 సంఘాలకు మంజూరైన 7044 మంది మహిళలకు చీరలు పంపిణీ చేసినట్లు తెలిపారు. రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలు నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని, తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీలను అమలు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్సూర్ నాయక్, ఏపిఎం దుర్గాప్రసాద్, జిల్లా మహిళా సమైక్య అధ్యక్షురాలు సరిత, పంచాయతీ కార్యదర్శి ఉమారాణి, సి సి శ్రీనివాసరావు, మహిళా సంఘం ప్రతినిధులు జ్యోతి, ఉమా, లావణ్య, రేషన్ డీలర్లు మాధవి, కల్పన, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు దున్న శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బోళ్ల నర్సిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిల్లంచర్ల సత్యనారాయణ, దున్నా లింగయ్య, గుండు విజయరామారావు, వల్లెపు శ్రీనివాస్, దున్నా రాజు, కాసాని శివకృష్ణ, శ్రీరాముల శ్రీను, జలాలుద్దీన్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బోనగిరి ఉపేందర్, నాయకులు ఎండి రఫీ, తంగళ్ళ లింగయ్య, అంగన్ వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళా సంక్షేమానికి ప్రభుత్వం కృషి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



*మునగాల, నవంబర్ 24,ప్రభాతవార్త :*

మహిళా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎనలేనికృషి చేస్తుందని కోదాడ శాసనసభ్యురాలు పద్మావతి రెడ్డి అన్నారు, సోమవారం మండల కేంద్రంలోని స్థానిక గ్రామపంచాయతీకార్యాలయం నందు ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి పలువురు మహిళలకు చీరలు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, గ్యాస్ సిలిండర్ పై సబ్సిడీ, పొదుపు సంఘాలకు వడ్డీ లేని రుణాలు, మహిళా పొదుపు సంఘాల వారికి సబ్సిడీపై క్యాంటీన్ల నిర్వహణ, ఐకెపి కేంద్రాల నిర్వహణ, ఇలా ప్రతి పథకాన్ని సబ్సిడీ రాయితీతో మహిళలకు అందిస్తూ వారిని కోటీశ్వరులుగా చేసేందుకు కృషి చేస్తున్నామని ఆమె తెలిపారు, ఈకార్యక్రమంలోఆర్డిఓసూర్యనారాయణ, మండలప్రత్యేకఅధికారిశిరీష ఎమ్మార్వో సరిత, ఎంపీడీవో రమేష్, ఏపీఎంకర్ణాకర్, ఏపీఎం కరుణాకర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి, కాసర్ల కోటయ్య, ఉప్పుల రజిత జానకి రెడ్డి, ఎలక నరేందర్ రెడ్డి, కొమ్ము ఇదారావ్ పాల్గొన్నారు.

## కోదాడ వార్త




## మహిళా శక్తి చీరల పంపిణీ



*నడిగూడెం, నవంబర్ 24, ప్రభాతవార్త*

:మండల కేంద్రమైన నడిగూడెంలో సోమవారం మహిళా శక్తి చీరలను పంపిణీ చేశారు. పొదుపు సంఘాల మహిళలకు ఎంపీడీవో మల్సూర్ నాయక్ చీరలు పంపిణీ చేశారు. సిరిపురం గ్రామంలో మాజీ సర్పంచ్ మొక్క లక్ష్మీ ్మ వీణ బిక్షపతి చీరలను పంపిణీ చేశారు. మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆమె అన్నారు. మండలంలోని పలు గ్రామాలలో ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లు ఉమారాణి, రాంపల్లి సతీష్, మాజీ ఎంపీటీసీ జ్యోతి, ఏపిఎం దుర్గాప్రసాద్, సీసీ శ్రీనివాస్, సంఘ బంధం అధ్యక్షులు నాగలక్ష్మి ్మ, వినోద, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల్లో ఆందోళన

*నడిగూడెం, నవంబర్ 24, ప్రభాతవార్త :*

ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష ఆందోళన కలిగిస్తుంది. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులంతా విధుల్లో కొనసాగాలంటే పదోన్నతులు పొందాలంటే ఉపాధ్యాయ అర్హత పరీక్ష తప్పనిసరిగా పాస్ కావాలి. సుప్రీం కోర్ట్ తీర్పు ప్రకారం సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులంతా టెట్ తప్పనిసరిగా పాస్ కావాలి. లేని పక్షంలో ఉద్యోగాన్ని వదులుకోక తప్పదు. దీంతో ఆందోళన చెందుతున్నారు. జిల్లాలో 3,702 మంది ఉపాధ్యాయులు ఉన్నారు. టెట్ అర్హత కలిగిన వారు 1163 మంది అర్హత లేని టీచర్లు 2539 మంది టెట్ రాసే నిరుద్యోగులు 6 వేలు పైచిలుకు ఉన్నారు. ఈనెల 15న దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైంది. 29 వరకు దరఖాస్తులను స్వీకరిస్తారు. వచ్చే ఏడాది జనవరి 3 నుంచి 31 వరకు సి బి టి విధానంలో పరీక్షలు నిర్వహించేలా షెడ్యూల్ విడుదల చేశారు. నిరుద్యోగులు కూడా జిల్లాలో 6000కు పైగా ఉన్నారు. వీరంతా టెట్ పరీక్ష రాసేందుకు సిద్ధమవుతున్నారు. డీఎడ్ అభ్యర్థులు పేపర్ 1, బీఈడీ అభ్యర్థులు పేపర్2, పరీక్ష రాయాల్సి ఉంది. ఇన్ సర్వీసులో ఉన్న ఏ సిటీలు పేపర్ 1, స్కూల్ అసిస్టెంట్లు పేపర్2 పరీక్ష రాయాల్సి ఉంటుంది. ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష ఆందోళన ప్రారంభమైంది.

## వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో స్థానిక క్రీడాకారులకు గోల్డ్ మెడల్స్

*కోదాడ, నవంబర్ 24, ప్రభాతవార్త :*



స్థానిక ఖ్యాతి స్పోర్ట్స్ అకాడమీ క్రీడాకారులు మూడు రోజులపాటు వరంగల్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో సూర్యాపేట జిల్లా నుండి గర్ల్స్ యూత్, జూనియర్, సీనియర్ విభాగంలో 10 మంది పోటీల్లో పాల్గొనగా అందులో 63 కేజీల విభాగంలో పవిత్ర గోల్డ్ మెడల్, 69 కేజీల విభాగంలో వి. గౌరీ గోల్డ్ మెడల్ తో పాటు మిగతావారు ఓవరాల్ గా 18 మంది గోల్డ్, సిల్వర్, కాంస్య పథకాలను సాధించినట్లు కోచ్ లు ఖ్యాతి, ప్రఫుల్ల కుమార్, మనోజ్ కుమార్ లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పతకాలు సాధించిన క్రీడాకారులను స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు అసోసియేషన్ నాయకులు అభినందించి ట్రోఫీలను అందజేశారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు శిక్షణ ఇచ్చిన కోచ్ లను అభినందించారు. ఈనెల 24 నుంచి 30 వరకు రాజస్థాన్ లోని బికానిర్ లో జరిగే ఖేలో ఇండియా యూనివర్సిటీ 2025 క్రీడలకు అదేవిధంగా డిసెంబర్ 1 నుంచి 5 వరకు కేరళ త్రిశూల్ లో జరిగే అశ్విత ఖేలో ఇండియా సౌత్ జోన్ పోటీలకు తెలంగాణ రాష్ట్రం నుంచి టెక్నికల్ అఫీషియల్ గా కోచ్ పాలడుగు ఖ్యాతి నియమించబడినట్లు తెలిపారు.

## మర్రిగూడ లో ఇందిరమ్మ చీరల పంపిణీ

*గట్టుప్పల్ మర్రిగూడ:ప్రభాతవార్త*

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంను మర్రిగూడ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో సోమవారం మాజీ మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి అనిల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన మాట్లాడుతూ,"మహిళల గౌరవం, ఆత్మస్థైర్యం కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ పథకం ప్రతి అక్కాచెల్లెమ్మకు చేరాలన్న ధ్యేయంతో పారదర్శకంగా పంపిణీ జరుగుతోంది. పేద కుటుంబాలు పండగ రోజులలో భారం అనిపించే సమయంలో ప్రభుత్వం అందిస్తున్న ఈ చీరలు వారికి చిన్న సహాయం అయినా పెద్ద సంతోషాన్ని ఇస్తాయి. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో ముందంజలో ఉంది" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడ మాజీ సర్పంచ్ నీలిమచంద్రశేఖర్, మాజీ ఎంపిటిసి వెంకట పే మాజీ ఎంపిటిసి వెంకటంపెట బాలయ్య,



పగడాల యాదయ్య గ్రామ శాఖ అధ్యక్షుడు పొనుగోటి శేఖర్, గ్రామపంచాయతీ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు పాల్గొని చీరలను స్వీకరించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, వార్డు సభ్యులు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్ లో కోతులు హల్ చల్ ..

## వానర ల నుంచి రక్షించండి స్థానిక ప్రజలు

*నాగార్జున సాగర్. ప్రభాతవార్త నవంబర్*

తెల్లవారితే చాలు అక్కడి ప్రజలకు పక్షుల కిలకిలరాగలు వినిపించవు,కేవలం కోతుల కిచకిచ లే స్వాగతం పలుకుతాయి.గత కొద్ది రోజులుగా నాగార్జునసాగర్ నందికొండ పట్టణంలో కోతుల బెడద తీవ్రరూపం దాల్చింది,గుంపులుగుంపులుగా ఊరి మీద పడుతున్న వానర సేన,ఇళ్లల్లోకి చొరబడి బీభత్సం సృష్టిస్తోంది.

ఇంట్లో ఉంటే భయం,బయటకొస్తే దడ పట్టణ ప్రజల పరిస్థితి అట్లా తయారయ్యింది.తలుపు కాస్త తెరిచి ఉంచితే చాలు వంటింట్లోకి దూరి అన్నం గిన్నెలు ఎత్తుకెళ్లడం,ఫ్రిజ్‌లు తెరిచి పాలు,పెరుగు ఆరగించడం కోతులకు నిత్యకృత్యమై పోయింది,మేడ మీద బట్టలు ఆరేయలన్నా,వడియాలు పెట్టాలన్నా హడలిపోతున్నారు.

ఉదయం బడికి వెళ్లే చిన్న పిల్లల చేతిలో స్నాక్స్ బాక్సులు లాక్కోవడం,తిరగబడితే కరవడానికి రావడం తల్లిదండ్రు లను ఆందోళనకు గురిచేస్తోంది,నిన్నటికి నిన్న ఓ వృద్ధురాలి చేతిలోని సంచిని లాక్కుని భయందోళనకు గురి చేసింది,అంతేకాకుండా ఇలాంటి సంఘటనలు హిల్ కాలనీ,ఫైలన్ కాలనీ లలో తరచూ అనేకం చూస్తున్నం,పట్టణంలో కోతుల దాడులను చూసి స్థానికులలో కలకలం రేపుతుంది,

పట్టణ పరిస్థితి ఇలా ఉంటే,అంతర్జాతీయ



పర్యాటక కేంద్రంగా పేరుగాంచిన నాగార్జున సాగర్ పర్యాటక కేంద్రంలో ప్రస్తుతం వానర మూకల తీవ్రతతో పర్యాటకులలో అలజడి ప్రకృతి అందాలను,సాగర్ జలాశయాన్ని వీక్షి ంచి ఆనందంగా గడపడానికి వచ్చే పర్యాటకులు కోతుల దాడితో బెంబేలెత్తి పోతున్నారు,

ఇటీవల కాలంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రస్ట్ గేట్లు తెరవడంతో పర్యాటకుల సందడి నెలకొంది, స్థానిక చిరువేపారులు తెలిపిన వివరాల ప్రకారం సాగర్ కొత్త వంతెన మీదుగా ప్రధాన జల విద్యుత్ కేంద్రం సమీపాలలో పర్యాటకుల తాకిరి భారీగా ఉంటుంది,ఈ ప్రదేశాలలో కోతులు గుంపులుగా తిరుగుతు,పర్యాటకులు ప్రకృతిని వీక్షి ంచటానికి వచ్చిన వారిని కూడా దాడి చేసినట్లు తెలిపారు,సాగర్ పరిసర ప్రాంతాల్లో,ముఖ్యంగా డ్యామ్ వ్యూ పాయింట్,మరియు పార్కుల్లో కోతుల సంచారం విపరీతంగా పెరిగింది.ఇవి ఒకటి రెండు కాదు,గుంపులు గుంపులుగా సంచరిస్తూ పర్యాటకులపై దాడి చేస్తున్నాయ్,పర్యాటకుల



చేతిలో కనీసం మంచినీళ్ల బాటిల్ కనిపించినా,స్నాక్స్ ప్యాకెట్లు ఉన్నా క్షణాల్లో ఎగబడి లాక్కుపోతున్నాయి.అడ్డుకుంటే దాడికి దిగుతునాయి,ముఖ్యంగా చిన్న పిల్లలు,వృద్ధులతో వచ్చే కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఆహ్లాదం కోసం వస్తే,ఈ కోతుల గోల వల్ల ఇబ్బందులకు గురవుతున్నామని, హైదరాబాద్ నుంచి వచ్చిన ఓ పర్యాటకుడు వాపోయారు.

కేవలం పర్యాటకులే కాకుండా,ఇక్కడ ఉండే చిరు వ్యాపారులు కూడా కోతుల దెబ్బకు విలవిలలాడుతు న్నారు.తమ దుకాణాల్లోని తినుబండా రాలు,బత్తయి లను కోతులు ఎత్తుకెళ్తుండ టంతో జ్యూస్ వ్యాపారులు,చిరు వ్యాపారులు ఆర్థికంగా నష్టపోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయిఇప్పటికైనా అధికారులు స్పందించి,కోతుల నివారణకు చర్యలు చేపట్టాలని, పర్యాటకులకు రక్షణ కల్పించాలని స్థానికులు మరియు యాత్రికులు కోరుతున్నారు.




## సమాజ సేవే లక్ష్యంగా.. బుసిరెడ్డి

*పెద్దవూర నవంబర్ 24 ప్రభావ వార్త*



ప్రజా సేవలో సమాజ సేవకుడు బుసిరెడ్డి ఫౌండేషన్ స్థాపకుడు బుసిరెడ్డి పాండన్న ముందుంటు న్నారు. మండల కేంద్రంలోని నిరుపే ద లను ఆయన అక్కున చేర్చుకుని ఆర్థిక సహాయాలు అందజేస్తున్నారు. నియోజక వర్గంలోని తండాలు,గ్రామాలలోని నిరుపేద కుటుంబాలకు ఆయన ఆర్థిక సహాయాలు అందిస్తూ బాసటగా నిలుస్తున్నారు.ఇప్పటికే నియోజకవర్గం వ్యాప్తంగా.. కుల మతాలకతీతంగా ఆర్థిక సాయాలు అందిస్తూ తన మానవత దృక్పతాన్ని చాటుకుంటున్నాడు.బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పేదల పక్షాన నిలుస్తున్నాడు.నియోజకవర్గం వ్యాప్తంగా ఆపదలో ఉన్నవారికి ఆర్థిక సాయం అందిస్తూ పెద్దన్న పాత్ర పోషిస్తున్నారు.నూతన వధూవరులకు పాండన్నా పెళ్లి కానుక,నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థుల ఉన్నత చదువుకు బుసిరెడ్డి పాండన్న ప్రోత్సా హం అందిస్తున్నారు.వృద్ధులకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నారు.మహిళలకు ఆర్థిక చేయూతతో పాటు గ్రామాలలో ప్రతి పేదవానికి తోడ్పాటుగా ఉంటూ వినూత్న పథకాలను ప్రవేశపెట్టి ప్రజలతో మమేకమవుతున్నారు.నియోజకవర్గంలోని వివిధ గ్రామాలలోని బడులు,దేవాలయాలతో పాటు ఏ ఇంటిలో ఆపద వచ్చిన ముందు వరుసలో నిలబడి అండగా ఆపన్న హస్తంగా ఉంటున్నాడు.

అయ్యప్ప స్వాములకు అల్పాహారాలు అందిస్తూ పడిపూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.గ్రామాలలోని ప్రజల కష్టాలు తీర్చేందుకు రోడ్డు మరమ్మతులు చేపడుతున్నారు.రైతులకు నానో యూరియా పంపిణీ,పంటలకు డ్రోన్ తో మందుల పిచికారి వంటి సరికొత్త పద్ధతులను సొంత ఖర్చులతో అందిస్తున్నారు.నియోజకవర్గ వ్యాప్తంగా మరణించిన మృతదేహాలకు అంతిమ సంస్కారాలకు ఆత్మ భరోసా అందిస్తూనే.. ఫౌండేషన్ ద్వారా వారి బంధువులకు ఆత్మీయ అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.గ్రామాలలో ఇప్పటికే లక్షలు ఖర్చు చేసి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న బుసిరెడ్డి పాండన్నను నియోజకవర్గంలోని వివిధ గ్రామాల ప్రజలు ప్రశంసిస్తున్నారు.

## గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

*చిలుకూరు, నవంబర్ 24, ప్రభాతవా*



గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా తమ లక్ష ్యమని శాసన సభ్యురాలు ఉత్తం పద్మావతి రెడ్డి అన్నారు. మండలంలోని కొండాపురం గ్రామంలో టీజీఎస్ పి డి సి ఎల్ నిధులు రూ,2.58 కోట్లతో 33/11 విద్యుత్ సబ్ స్టేషన్ అభివృద్ధి పనులకు ఆమె సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. విద్యుత్ సబ్ స్టేషన్ ను సేవలను ప్రజలు, వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. భవనాలు లేని ప్రభుత్వ కార్యాలయాలకు పక్కా భవనాలు నిర్మిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పద్మావతి రెడ్డిని సత్కరించారు ఈ కార్యక్రమంలో చింతకుంట్ల లక్షీ ్మనారాయణ రెడ్డి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గీత వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి పెండ్రాతి హనుమంతరావు, బుడిగం లింగయ్య, రామారావు, వట్టికూటి నాగయ్య,ఎస్. కె సొందు మియా, పాల్గొన్నారు.

## శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ కమిటీ ప్రమాణ స్వీకారం

*చిలుకూరు, అక్టోబర్ 24, ప్రభాతవా*



మ్తండల కేంద్రంలోని కాలువ ఒడ్డున ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ నూతన కమిటీని సోమవారం ఎండోమెంటు ఈవో మృత్యుంజయ శాస్త్రి సమక్షంలో దేవాలయ కమిటీని చిలుకూరు మండల అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకార మహోత్స వం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన కమిటీని అభినందనలు తెలుపుతూ పలువురు ఘనంగా సత్కరించారుఆంజనేయస్వామి దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తామని కమిటీ సభ్యులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ కొడారు వెంకటేశ్వర్లు, మాదారపు లక్ష ్మయ్య, కట్టెకోల చంద్రయ్య, అఖిలపక్ష నాయకులు హనుమంతరావు అలస కాని జనార్ధన్, పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్సీ ,ఎమ్మెల్యే

*హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 24:*



ఈనెల 22వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాచర్ల జిల్లా, రెంటచింతల మండలంలోని పాశర్లపహాడ్ గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో హాలియా మున్సిపాలిటీ 4 వ వార్డు కి చెందిన కాతోజు పరిపూర్ణ చారి(35) అక్కడికక్కడే మృతి చెందాడు. ఇతనితో పాటుగా అన్నయ్య కాతోజు శ్రీనివాసచారి కి తీవ్రగాయాలు కావడంతో ఇతనిని పోలీసులు మాచర్ల హాస్పిటల్ కి తరలించారు. విషయం తెలుసుకున్న నల్లగొండ జిల్లా ల్టీ శంకర్ నాయక్ గురజాల ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి పరిపూర్ణ చారి కుటుంబ సభ్యులకు పరామర్శించి, మనోధైర్యం చెప్పి వారికి 10000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి అక్కడి గురజాల వైద్యులతో మాట్లాడి పోస్టుమార్టం త్వరితగతిన చేయించారు. ఇట్టి యాక్సిడెంట్ విషయం తెలుసుకున్న నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి పరిపూర్ణ చారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, గాయపడిన శ్రీనివాసచారిని నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అక్కడి వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరిపూర్ణచారి కుటుంబ సభ్యులు కాతోజు ఎల్లయ్య చారి, సొనగంటి సాగరాచారి, మైనార్టీ సెల్ అధ్యక్షులు మజహర్ మొహియుద్దీన్, ముత్యాల జానయ్య, కిషన్ నాయక్, శివ, శీను తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు చీరల పంపిణీ

*నిడమనూరు ప్రభాతవార్త నవంబర్24*



ముప్పారం గ్రామంలో సోమవారం మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం మహిళలకు చీరల పంపిణీ చేశారు. మహిళలకు అనేక పథకాలు ప్రభుత్వమే అమలు చేస్తుందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సొంత ఇల్లు లేని మహిళలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తుందని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నందికొండ మట్టా రెడ్డి, ముంగి శివ మారయ్య, నర్సింగ్ విజయ్ కుమార్ గౌడ్, కోట్ల సైదయ్య, కంచి పాపయ్య, దారం యాదగిరి, గొంగడి శ్రీను, అశోక్, శంకర్, చిల్లపల్లి నరసయ్య లక్షీ ్మనారాయణ , బాలాజీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి



*హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 24:*

ధాన్యం కొనుగోలు కేండాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం అనుముల మండలం కొత్తపల్లి, చల్మారెడ్డి గూడెం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు తక్కువ రేట్ ధరకు ధాన్యాన్ని విక్రయించకుండా కొనుగోలు కేంద్రాలలో పోసి ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధరను పొందాలని సూచించారు. కార్యక్రమంలో కార్యక్రమంలో నల్లగొండ పీడీ శేఖర్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్, డైరెక్టర్ రఘుపతి రెడ్డి, అలుగుల బ్రహ్మారెడ్డి, ఉడుతూరు అలుగుల రమణారెడ్డి కోట నాగిరెడ్డి, నర్సిరెడ్డి, పల్లె శ్రీనివాస్ రెడ్డి చింత రెడ్డి ప్రభాకర్ రెడ్డి అలుగులచిన వెంకట్రెడ్డి మేకల పరమేశం పోతనబోయిన సురేష్ ఉడుతూరు అంజిరెడ్డి బూడిద విజయ్ బూడిద ఏసు కృష్ణమాచారి కనకరాజు కొండలు జ్యోతి కట్ల సైదమ్మ తరి మంగమ్మ చిత్రం ఎంకమ్మ నీలం లలిత కనకరాజు దేవకరణ రావుల రాంబాబు, రావుల శ్రీనివాస్, ఏపి ఎం లక్షీ ్మనారాయణ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి నల్లగొండ జిల్లా క్రికెట్ టీంకు ప్రధాన బౌలర్ గా ఎన్నికైన శివదీక్షిత్



చండూరు రూరల్,24 నవంబర్, ప్రభాతవార్త : పట్టుదలకు ప్రతిరూపం, తల్లిదండ్రుల ప్రోత్సాహం కలగలసి మట్టిలో మెరిసిన మాణిక్యం ఈ బొమ్మరబోయిన శివ దీక్షి త్. మండలంలోని కస్తాల గ్రామానికి చెందిన బొమ్మరబోయిన సైదులు కవిత దంపతుల మొదటి సంతానమైన ఇతను చండూరులోని కృష్ణవేణి స్కూల్ లో 8వ తరగతి చదువుతున్నాడు. ఆదివారం నల్లగొండలోని మేకల అభినవ్ అవుట్ డోర్ స్టేడియం లో హెచ్ సి ఏ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ 14 బాలుర క్రికెట్ టీం సభ్యుల ఎంపికలో ఉత్తమ ప్రతిభ కనబర్చి ఉమ్మడి నల్లగొండ జిల్లా టీంకు ఎంపిక కావడంతో పాటు జట్టుకు వైస్ కెప్టెన్ గా ఎన్నిక కావడం ఎంతో సంతోషకరమైన విషయం. కృషి వుంటే మనుషులు ఋషులవుతారు అన్నది అక్షరాల నిజం చేశాడు శివ దీక్షి త్. ఒక మారుమూల పల్లె అయిన కస్తాలలో పేద కుటుంబంలో జన్మించి, ఎలాంటి ఆటస్థలం, అవకాశాలు లేకున్నా తన స్వయంకృషితో ఆట మీద ఉన్న మక్కువతో నిత్యం ప్రాక్టీస్ చేసి నేడు జిల్లా టీంకు ఎంపిక కావడం విశేషం. భవిష్యత్ లో అందివచ్చిన అవకాశంతో తను మంచి ప్రతిభ కనబర్చి ఉత్తమ స్థానంలో ఉండాలని అందుకు హెచ్ సీ ఎ ఎంపిక దోహదపడాలని ఆశిద్దాం....

అమ్మ నాన్నల ప్రోత్సాహమే..... అమ్మానాన్నలు అందించిన ప్రోత్సాహంతోనే పట్టుదలతో ప్రయత్నం చేశానని, కృషి ఫలితమే తాను ఉమ్మడి నల్లగొండ జిల్లా జట్టుకు ప్రధాన బౌలర్ గా ఎంపిక కావడం జరిగిందని శివదీక్షి త్ తెలిపారు. జట్టులో సభ్యుడిగా ఎంపికవడంతో పాటు వైస్ కెప్టెన్ గా ఎంపికవ్వడం చాలా ఆనందం కలిగించిందని అన్నారు. ఈ సందర్భంగా శివ దీక్షి త్ మాట్లాడుతూ తన ప్రతిభను గుర్తించి ఎంపిక చేసిన నల్లగొండ జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి సయ్యద్ అమీనుద్దీన్, కోచ్ లు షఫీ, బుచ్చిబాబు లకు, ప్రోత్సహించిన అమ్మానాన్నలకు ధన్యవాదాలు తెలియజేశారు. వచ్చిన అవకాశాన్ని సక్రమంగా వినియోగించుకొని రాగల రోజుల్లో తన భవిష్యత్తుకు బాటలు వేసుకోగలనని ఆశాభావం వ్యక్తం చేశారు.

## అయ్యప్ప దీక్షలతో మానసిక పరివర్తన

### ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నివాసంలో మహా పూజ



యాదగిరిగుట్ట, నవంబర్ 24,ప్రభాతవార్త : ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నివాసంలో నిర్వహించిన అయ్యప్ప మహా పడి పూజ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అయ్యప్ప నామస్మరణతో పడి పూజ కార్యక్రమం ఆద్యంతం ప్రతి ఒక్కరిని భక్తి పారవశ్యంలో మునిగేలా చేసింది. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అంతకు ముందు యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామిని జిల్లా కలెక్టర్ హనుమంత రావు తో,పలువురు నాయకులతో కల్సి దర్శించుకున్నారు. మంత్రికి వేద పండితులు ఆశీర్వాదం,తీర్థ ప్రసాదాలు అందజేశారు.అయ్యప్ప ఆశీర్వాదంతో ప్రజలంతా సుఖంగా ఉండాలి : మంత్రి కోమటిరెడ్డి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఈ సందర్భంగా అయ్యప్ప భక్తులను ఉద్దేశించి మాట్లాడారు.... "నాకు అయ్యప్ప స్వామి అంటే అత్యంత ఇష్టం. ఇంత మంది అయ్యప్ప భక్తులను చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉన్నది. మంచి ఆధ్యాత్మిక భావన కలుగుతుంది. అయ్యప్ప దీక్ష మనిషిలో గొప్ప పరివర్తన తీసుకు వస్తుంది.ఈర్ష్యా, ద్వేషాలు,దురలవాట్లు తగ్గి సమాజం పట్ల కరుణ గుణం



కలుగుతుంది.భగవంతుడు కూడా చెప్పేది సాటి మనిషిని ప్రేమించమనే కదా. 41రోజుల మండల కఠిన దీక్షలో సాక్షాత్తు అయ్యప్పను మీలో చూస్తాం. చన్నీటి స్నానం,ఒక్క పూట భోజనం,కటిక నేల మీద నిద్ర అయ్యప్ప దీక్షలో కఠిన నియమాలు. వాటిని పాటిస్తూ మండల కాలంలో గొప్ప మార్పు దీక్ష పరుల్లో కల్గుతుంది. అయ్యప్ప స్వామి దయతో రైతులు పాడి, పంటలతో,ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్న. ఇంత మంచి ఆధ్యాత్మిక వాతావరణంలో పడి పూజ కార్యక్రమం నిర్వహించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య గారికి అభినందనలు." అని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు మార్కెట్ కమిటీ చైర్మన్ డిసిసి ప్రెసిడెంట్లు మరియు పలువురు నాయకులు అందరూ పాల్గొనడం జరిగింది.

## ఇందిరమ్మ చీరల పంపిణీ



చండూరు రూరల్, 24 నవంబర్, ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమంలో భాగంగా సోమవారం తుమ్మలపల్లి గ్రామంలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంను ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి కిరణ్ , తుమ్మలపల్లి దేవాలయ చైర్మన్ గుండ్రెడ్డి రమ్య రామలింగారెడ్డి , గ్రామ శాఖ అధ్యక్షులు గజ్జల శ్రీనివాస్ రెడ్డి , మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కురుపాటి శేఖర్ , మాజీ సర్పంచ్ బోయపల్లి ప్రసాద్ గౌడ్ , గుండ్రెడ్డి సంజీవరెడ్డి , మహిళా సంఘాల అధ్యక్షురాలు జక్కల యాదమ్మ , ( పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లకు అడ్డుగా ఉన్న జీవో 46ను రద్దు చేయాలి

కొండమల్లేపల్లి 24 నవంబర్, ప్రభాతవార్త:





బీసీ రిజర్వేషన్లకు అడ్డగా ఉన్న జీవో 46 ను రద్దుచేసి, 42 శాతం రిజర్వేషన్ అమలు చేశాకే ఎన్నికలు జరపాలని సామాజికవేత్త, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం 300 మంది సభ్యులతో భారీ ర్యాలీ నిర్వహించి శాంతియుత ర్యాలీని నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం డాక్టర్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు కామారెడ్డి డిక్లరేషన్ లో 42 శాతం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ కల్పిస్తామని ఆర్డినెన్స్, జీవో చట్టసభల్లో బిల్లు ఆమోదం చేసి కేంద్రంపై ఒత్తిడి తేకుండాఅభివృద్ధి నిధుల పేరుతో జీవో నెంబర్ 46 ను తీసుకువచ్చి రిజర్వేషన్లు 50!! కు మించకూడదని తెలుపుతూ ఎన్నికలు జరిపే ఆలోచన చేస్తున్నారనీ,ఇచ్చిన మాటకు కట్టిబడి ఉండి 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా ఇచ్చేంతవరకు ఎన్నికలు జరపకూడదని డిమాండ్ చేశారు. తమిళనాడు తరహాలో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి9 వ షెడ్యూల్లో చేర్చిన తర్వాతే ఎన్నికలు జరిపి బీసీలకు శాశ్వతమైన పరిష్కారం చూపి న్యాయం చేసినట్లయితే ప్రభుత్వము చరిత్రలో నిలిచిపోయేట్లు ఉందని తెలిపారు లేనియెడల బీసీలను మరోసారి మోసం,అన్యాయం చేసినట్లుగా అవుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో ఎంపి కైసర్ ఖాన్, కోట్ల జగదీష్, బొడిగ శంకర్ గౌడ్, ఏరుకొండ రామ్,భూతరాజు భరత్, చిలువేరు శ్రీధర్, గిరి వెంకట్, రజనీకాంత్, మల్లేష్,యాదయ్య, కుంభం శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు వార్త

## నామాపురం-అంతంపేట రోడ్ మరమ్మతులకు శ్రీకారం !!



గట్టుప్పల్ ప్రభాతవార్త

గట్టుప్పల్ మండలం నామాపురం నుండి అంతంపేట వరకు కలిపే ప్రధాన రహదారి గత రెండు దశాబ్దాలుగా పూర్తిగా దెబ్బతిన్న పరిస్థితుల్లో ఉండడంతో, రాకపోకలు తీవ్రంగా అంతరాయం కలిగిన విషయం తెలిసిందే. ముఖ్యంగా ప్రతి ఏడాది వర్షాకాలంలో రోడ్డుపై వర్షనీరు నిల్వ ఉండటంతో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి, సాధారణ ప్రజలతో పాటు ఫ్లోరోసిస్ వ్యాధిగ్రస్తులు, వికలాంగులు, బాటసారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ సమస్యను మీడియా రిపోర్టులు మరియు స్థానిక ప్రజాప్రతినిధుల ద్వారా తెలుసుకున్న మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు, అభివృద్ధి ప్రదాత కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జాతీయ ఉపాధి హామీ పథకం (విళినిబిళీ) ద్వారా రహదారి మరమ్మతుల కోసం ..10 లక్షల రూపాయలను మంజూరు చేయించారు.ఈ నిధులతో రోడ్డులోని కంపచెట్ల తొలగింపు, గుంతల పూడ్చివేత వంటి ప్రాథమిక పనులను రిదితీ సహాయంతో కంచుకట్ల సంపత్ ప్రారంభించడంతో రెండు గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.గ్రామస్థులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఇది చాలా ఏళ్లుగా ఎదురుచూస్తున్న అభివృద్ధి కార్యక్రమమని పేర్కొన్నారు.

## రత్తిపల్లిలో ఇందిరమ్మ చీరల పంపిణీ

గట్టుప్పల్ /మునుగోడు ప్రభాత వార్త:



కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నాయకత్వంలో రత్తిపల్లి గ్రామంలో మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఇందిరా మహిళా శక్తి పథకం కింద ప్రభుత్వం అందించిన నాణ్యమైన చీరలను ఈరోజు పంపిణీ చేశారు.గ్రామంలోని ఆడపడుచుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని చేపట్టిన ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఆనందాన్ని వ్యక్తం చేశారు.ప్రభుత్వం తీసుకొస్తున్న ప్రజాసంక్షేమ కార్యక్రమాలు గ్రామస్థాయిలో అమలవుతున్న తీరు పట్ల మహిళలు సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కార్యక్రమంలో :రత్తిపల్లి మాజీ సర్పంచ్ మాధగోని రాజేష్ గౌడ్పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్గ్రామ సంఘబంధం అధ్యక్షురాలు జ్యోవ్స్నా.ఓ.ఏ సుజారేషన్ డీలర్ రామచంద్రంఫీల్డ్ అసిస్టెంట్ సుదర్శన్అంగన్వాడీ టీచర్ మంగర్మాసమల్ల వెంకచ్నొల్లేటి వెంకటేశ్వర్లుగ్రామ ప్రజలు, గ్రామ పంచాయతీ సిబ్బంది. పాల్గొన్నారు.

## కైలాస్ నేతకు ఘన స్వాగతం పలికిన నాయకులు

గట్టుప్పల్ /మునుగోడు: ప్రభాతవార్త 24

నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గానికి చెందిన ప్రజల ప్రియతమ నాయకుడు, తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన పున్నం కైలాస్ నేతకు ఈ రోజు స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాట దశలో ఆయన చేసిన కృషి, త్యాగాలు ఎంతో గొప్పవని ఈ సందర్భంగా పలువురు నాయకులు గుర్తుచేశారు.పున్నం కైలాస్ నేతను నల్గొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ (దీదిది) అధ్యక్షుడిగా నియమించిన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజలు, స్థానిక నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యమ యోధుడైన కైలాస్ నేతకు ఈ కీలక బాధ్యత దక్కడం పార్టీకి, జిల్లాకు గౌరవకారణంగా పేర్కొన్నారు.మునుగోడు నియోజకవర్గ ప్రజలు పున్నం కైలాస్ నేతకు అభినందనలు తెలియజేస్తూ, ఆయన నాయకత్వంలో జిల్లా అభివృద్ధి మరింత వేగంగా ముందుకు సాగుతుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

# ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్ .ప్రభాతవార్త. నవంబర్ 24

నకిరేకల్ పట్టణంలోని సాయిబాబా ఆలయం మందిరంలో నిర్వహించిన నకిరేకల్ మండాలనికి సంభంధించిన కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ !! దిలీళినీ చెక్కులను మరియు ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేసిన., వేముల వీరేశంఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ శ్రీకారం చుట్టారు.. గతంలో పంపిణీ చేసిన చీరల నాణ్యత లేనివి పంపిణీ చేశారు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడబిడ్డలకు చీరలు పంపిణీ చేస్తున్నాం టిఆర్ఎస్ పాలనలో వైద్యం విద్య అని కాకుండా అన్ని రంగాలను విద్యాసం చేశారు మన నియోజకవర్గముకు 3500 ఇంద్ర మహిళను కేటాయించాం మరో దఫా మార్చిలో కేటాయిస్తాంఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ .చౌగోని రజిత. శ్రీనివాస్ గౌడ్ .నకిరేకల్ మార్కెట్ చైర్మన్. గుత్తా మంజుల



.మాధవరెడ్డి .కాంగ్రెస్ మండల అధ్యక్షులు .ఏసు పాదం .ఎమ్మార్వో యాదగిరి . పొన్నాల రాఘవరెడ్డి. గాజుల సుకన్య .శ్రీనివాస్ .భానోత్ వెంకన్న .యాసారపు లక్ష్మీ. వెంకన్న .రాచకొండ సునీల్ గౌడ్. వీరు .లింగాల వెంకన్న. అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# భైరవునిబండ గ్రామంలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ

మాజీ సర్పంచ్ దండ రేణుక అశోక్ రెడ్డి



**శాలిగౌరారం ప్రభాత వార్త నవంబర్ 24** శాలిగౌరారం మండలం భైరవునిబండ గ్రామంలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిని కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజు మహిళలకు చీరలు పంపిని చేసిన భైరవునిబండ గ్రామ మాజీ సర్పంచ్ దండ రేణుక అశోక్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మహిళల అభ్యున్నతికి కృషి చేయాలని మహిళా దీవెనతో రాష్ట్రం పచ్చగా ఉండాలనే సదుద్దేశంతో ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీకి శ్రీకారం చుట్టినందుకు మా ఆడపడుచుల తరుపున రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కి,భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి కి తుంగతుర్తి నియోజకవర్గ శాసన సభ్యులు మందుల సామేలు కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కట్టగూరి మహేష్,మాజీ సర్పంచ్ నరిగె శంభయ్య,గ్రామ శాఖ అధ్యక్షులు పడాల శంకరయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు దండ శ్రీనివాస్ రెడ్డి,బిసి సెల్ గ్రామ శాఖ అధ్యక్షులు అమరవాది లక్ష్మణాచారి,మహిళా అధ్యక్షురాలు మోదుగు ఆండాలు, సర్వయ్య,వాడపల్లి లక్ష్మి,జువీతి జోర్క శంకర్,ఈలకంటి నారాయణ రెడ్డి,బొమ్మలపల్లి రామలింగయ్య,మాజీ కారోబార్ చెరుకు అంజయ్య నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

కుమ్మర సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడు తాడూరు చంద్రం

**చిట్యాల రూరల్, నవంబర్ 24, ప్రభాతవార్త :** కుమ్మరుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కుమ్మర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని జిల్లా కార్యవర్గ సభ్యుడు తాడూరు చంద్రం డిమాండ్ చేశారు. చిట్యాల మండలంలోని వనిపాకల గ్రామంలో కుమ్మర సంఘం ఆధ్వర్యంలో జరిగిన గ్రామశాఖ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కుమ్మరులు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికపరంగా అభివృద్ధి చెందినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. కుమ్మర్లు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, కుమ్మర్ల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక సహాయ సహకారాలు అందించాలని కోరారు అనంతరం కుల పెద్దలు, సంఘం సభ్యులు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన గౌరవ అధ్యక్షుడిగా మిరుదొడ్డి వెంకటయ్య, అధ్యక్షుడిగా మిడిదొడ్డి సైదులు, ప్రధాన కార్యదర్శిగా మిడిదొడ్డి శైలేందర్, ఉపాధ్యక్షుడిగా మిడిదొడ్డి వెంకన్న, సహాయ కార్యదర్శిగా మిడిదొడ్డి విజయ్, కోశాధికారిగా మిడిదొడ్డి గోపాల్, కార్యవర్గ సభ్యులుగా



మిడిదొడ్డి గోపాల్, మిడిదొడ్డి సతీష్, మిడిదొడ్డి శంకర్, మిడిదొడ్డి దుర్గ లతో పాటు పలువురు ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. నూతన అధ్యక్షుడు సైదులు మాట్లాడుతూ సంఘం బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని, తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి కుల సంఘం పెద్దలు మిడిదొడ్డి కృష్ణమూర్తి, మిడిదొడ్డి అంజయ్య, మిడిదొడ్డి లక్ష్మయ్య, మిడిదొడ్డి నరసింహా తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

చిట్యాల రూరల్, నవంబర్ 24, ప్రభాతవార్త :



చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామ శివారులోని బోడగుట్ట సమీపం లో నిర్మించనున్న శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి నూతన ఆలయ నిర్మాణ పనులను తెలంగాణ రాష్ట్ర డెయిరీ అభివృద్ధి సహకార సమాఖ్య చైర్మన్ గుత్తా అమిత్ కుమార్ రెడ్డి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు చెరుకు సైదులు, మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి, సీనియర్ నాయకులు పల్లపు బుద్ధుడు, మాజీ ఉపసర్పంచ్ ఉయ్యాల లింగయ్య, సోషల్ మీడియా ఇంచార్జ్ పట్ల జనార్ధన్, జనపాల శ్రీను, పాకాల దినేష్, కురుపటి లింగయ్య, ఉయ్యాల లింగయ్య, మేడబోయిన శ్రీను, అనంతుల శంకర్, వసుకుల స్వామి, జనపాల జానయ్య తదితరులు పాల్గొన్నారు.

# గీతన్న రణభేరి రాష్ట్ర మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

కొప్పు అంజయ్య గౌడ్. గుడు గుంట్ల. బుచ్చి రాములు గౌడ్.

**నకిరేకల్ ప్రభాతవార్త నవంబర్ 24** సూర్యాపేట పట్టణంలో జరిగే గీత రణభేరి రాష్ట్ర మహాసభకు గీతా కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని నకిరేకల్ మండలం నోముల గ్రామంలో ఇంటింటి ప్రచారం చేయడం జరిగినది . అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ఎక్స్ గ్రేషియా విడుదల చేయాలి గీత కార్మికులకు 2000 నుంచి 5000 రూపాయలు చేయాలి ప్రతి సొసైటీ 5 ఎకరాల భూమిని ఇవ్వాలి అని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు కొప్పు అంజయ్య జిల్లా కమిటీ సభ్యులు గుడు గుంట్ల బుచ్చి రాములు చైర్మన్ గుండ గాని జంగయ్య గౌడ్ సొసైటీ అధ్యక్షులు బాదినీ యాదయ్య గౌడ్ మరియు సొసైటీ సభ్యులు పాల్గొనడం జరిగింది రాచకొండ పాపుల్ గౌడ్ కొప్పుల వెంకటేశ్వర్లు గౌడ్ రాచకొండ హుస్సేన్ గౌడ్ ఎరుకలి అంజయ్య గౌడ్ , భూపతి నరసింహా గౌడ్ రాచకొండ పెద్దలు గౌడ్ ఎల్లమకంటి శంకర్ గౌడ్ రాచకొండ సైదులు రాచకొండ సైదులు గౌడ్ పెద్ద సైదులు తదితరులు పాల్గొన్నారు






# మహిళల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

చిట్యాల రూరల్, నవంబర్ 24, ప్రభాతవార్త :



మహిళల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని నల్గొండ జిల్లా సమైక్య మహిళా అధ్యక్షురాలు ఆవుల మాధవి సుందర్, చిట్యాల ఏఎంసీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం అన్నారు. చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలోని మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలను వారు సోమవారం పంపిణీ చేసి మాట్లాడారు. మహిళల అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, రూ.500 గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ చీరలు, క్యాంటీన్లు, పెట్రోల్ బంకులు, సోలార్ ప్లాంట్లు వంటి అనేక పథకాలు అందిస్తోందని వివరించారు. ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో మొదటి విడతలో పెద్దకాపర్తికి 62 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని, రెండో విడతలో మిగిలిన అర్హులకు ఇండ్ల మంజూరుకు ఎమ్మెల్యే సానుకూలంగా ఉన్నారని చెప్పారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కంచర్ల గౌతంరెడ్డి, ఎదుళ్ల లక్ష్మి, ఏర్పుల శ్రీలత, నీలకంఠం లింగస్వామి, ఏర్పుల నరసింహ, తెల్సూరి సైదులు, సాగర్ల నాగరాజు, ఏర్పుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# యాసారపు పెద్ద వీరమ్మ కు నివాళులర్పించిన మున్సిపల్ చైర్ పర్సన్ రజిత శ్రీనివాస్ గౌడ్



**నకిరేకల్ ప్రభాతవార్త నవంబర్ 24** నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డుకు చెందిన యసారపు పెద్దవీరమ్మ అనారోగ్యంతో సోమవారం రోజు కన్నుమూశారు. ఈ సందర్భంగా మృతురాలి పార్థివ దేహానికి మున్సిపల్ చైర్మన్ రజిత శ్రీనివాస్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ కార్యక్రమంలో 15వ వార్డు కౌన్సిలర్ యాసారపు లక్ష్మి వెంకన్న, చౌగోని రాములమ్మ .సైదులు, గౌడ్. బానోతు వెంకన్న. తదితరులు పాల్గొన్నారు

# మానవసేవే పరమధర్మమని నేర్పిన మహానుభావుడు



**నార్కెట్పల్లి ప్రభాతవార్త నవంబర్ 23** మానవసేవే మాధవసేవ అని ప్రతి ఒక్కరు మానవ సేవ దృక్పథాన్ని అలవర్చుకోవాలని నేర్పిన మహాను భావులు భగవాన్ శ్రీ సత్య సాయి బాబా అని నార్కెట్పల్లి తాసిల్దార్ ఎల్ వెంకటేశ్వర్రావు అన్నారు. భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శతజయంతి ఉత్సవాల సందర్భంగా స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించి ఆయన నేర్పిన సేవ గుణాలను ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని అన్నారు కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ తరుణ్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# నేడే స్వయం సహాయక మహిళ సంఘాలకు మూడవ విడత వడ్డీ లేని రుణాల పంపిణీ

**అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలలో వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమం.**

**హాజరు కానున్న మంత్రులు, ఎంపీలు, శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు ప్రజాప్రతినిధులు.**

**రాష్ట్రంలోనే అత్యధికంగా 26.34 కోట్ల రూపాయల వడ్డీ లేని ఋణాలు నల్గొండ జిల్లాకు కేటాయింపు .**

**నల్గొండ జిల్లాలో వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తాం**

**జిల్లా కలెక్టర్ జిల్లా త్రిపాఠి**





**నల్గొండ. ప్రతినిధి. ప్రభాతవార్త నవంబర్ 24**
రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు ఇదివరకే రెండు విడతల్లో వడ్డీలేని రుణాలు పంపిణీ చేయగా ,మంగళవారం మరోసారి మూడో విడత పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలను పంపిణీ చేయనుంది. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 304 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను స్వయం సహాయక మహిళా సంఘాలకు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నది. ఈ విషయంపై రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క సోమవారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, డిఆర్డిఓలు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఈ విషయం తెలియజేశారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో ఇందిరా మహిళల శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా నల్గొండ జిల్లాకు మూడు లక్షల 66,000 చీరలు రాగా, 3 లక్షల చీరలను ఇదివరకే పంపిణీ చేయడం జరిగిందని, సోమవారం రాత్రి వరకు గ్రామస్థాయిలో చీరల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేస్తామని తెలిపారు.వడ్డీ లేని రుణాల కింద నల్గొండ జిల్లాకు రాష్ట్రంలోనే అత్యధికంగా 26.34 కోట్ల రూపాయలు విడుదల చేయడం పట్ల ఆమె ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో మూడవ విడత వడ్డీ లేని రుణాలు పంపిణీ కార్యక్రమాన్ని సవ్యంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంతకుముందు రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ వడ్డీ లేని రుణాలు పంపిణీ కార్యక్రమాన్ని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో పెద్ద ఎత్తున నిర్వహించాలని ఆదేశించారు.వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమాన్ని శాసనసభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించాలని,ఆయా నియోజకవర్గ కేంద్రంలో మండలాలకు, గ్రామ సమాఖ్యల ఓ బి ఓ లను పిలవాలని,వడ్డీ లేని రుణాల నిధులను సోమ వారమే విడుదల చేసిన్నట్లు ఆయన వెల్ల డించారు.ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతి నిధులందరిని ఆహ్వానించాలని చెప్పారు.రాష్ట్రంలో మహిళల ఆత్మగౌరవానికి ప్రతీకంగా భావించిన ఇందిర మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం బాగుందని జిల్లా కలెక్టర్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వ హిస్తుండడం పట్ల ఆయన అభినందించారు .చీరల నాణ్యత బాగున్నట్లు తమకు రాష్ట్ర వ్యాప్తంగా సమాచారం వస్తున్నదని తెలిపారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభి వృద్ధి శాఖ మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ పట్ల మహిళలు సంతోషంగా ఉన్నారని, వారి కళ్ళలో ఆనందం వ్యక్తం అవుతున్నదని అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు వారిని వ్యాపార పరంగా అభివృద్ధి చేయాల్సి ఉందని, బ్యాంక్ లింకేజీ కింద ఎక్కువ మొత్తంలో రుణాలు, వడ్డీ లేని రుణాలు, చీరల పంపిణీ కొనసాగుతున్నట్లు ఆమె తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం, వడ్డీ లేని రుణాలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నదని, 3,50,000 మహిళా స్వయం సహాయక సంఘాలకు మూడవ విడతన పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. శాసనసభ సభ్యుల సమక్షంలో వీటిని ఇవ్వాలని తెలిపారు. సెర్ఫ్ సీఈవో దివ్యదేవరాజన్ మాట్లాడుతూ వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమం పకడ్బందీగా నిర్వ హించేందుకు ఆర్డీవోలు,ప్రత్యేకధికారుల ఆధ్వర్యం లో అసెంబ్లీ నియోజకవర్గంలో కార్య క్రమాన్ని , నిర్వహించా లి ఈ కార్యక్రమానికి మండల గ్రామ ఓ బి సభ్యులను పిలవాలని, ఈ విషయంపై పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని, జిల్లా ఇన్చార్జి మంత్రితోపాటు, ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని, ఈ కార్యక్రమానికి వారిని ఆహ్వానించాలని చెప్పారు. జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మాధవి మాట్లాడారు.జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి ,గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, తదితరులు హాజరయ్యారు.

## నల్లగొండ వార్త

# కాళికాదేవి ఆలయ కమిటీ చైర్మన్ గా విద్యాదరా చారి

**చింతపల్లి(పి.ఏ. పల్లి) నవంబరు 24ప్రభాత వార్త:**



మండల పరిధిలోని అంగడి కుర్మపల్లి గ్రామంలో ఆదివారం శ్రీ కాళికాదేవి వడి బియ్యం కార్యక్రమాన్ని దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం డా "ముంజంపల్లి విద్యాదరా చారి ని రెండవ సారి దేవస్థాన చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తన కార్యవర్గ సభ్యులను నియమించుకునే అధికారం నూతనంగా తిరిగి ఎన్నికైన చైర్మన్ కే అప్పగిస్తూ కుల సమూహంలో తీర్మానించారు. నూతనంగా ఎన్నికైన చైర్మన్ కు జగన్మాత దివ్య ఆశీస్సులు ఎల్లవేళలా వుండాలని, గ్రామస్థులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు..

# ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ పుల్లారావు కు ఘనంగా సన్మానం

**నల్గొండ టౌన్ నవంబర్ 24, ప్రభాతవార్త:**



వైద్య సేవ రంగంలో గణనీయమైన సేవలకు, కంటి వైద్యంలో చేసిన కృషిని గుర్తించి డాక్టర్ పుల్లారావు కు ఇటీవల సేవారంగంలో రాష్ట్ర స్థాయి అవార్డు ప్రధానం చేయడం జరిగింది. సోమవారం నల్గొండ పట్టణంలోని ఆయన నివాసంలో త్రివేణి సంగమ సోషల్ వర్క్ సొసైటీ చైర్మన్ ఈద శేఖర్, సామాజిక కార్యకర్త, సీనియర్ అడ్వకేట్ కోరే శ్రీనివాసులు డాక్టర్ పుల్లారావుకు శాలువా కప్పి జ్ఞాపిక అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ.. గత కొన్ని దశాబ్దాలుగా వైద్య మరియు సేవారంగంలో పుల్లారావు తోడ్పాటు కృషి వెలకట్టలేనిదని సంస్థ ప్రతినిధులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో రామలింగం, వారి సిబ్బంది తదితరులు ఉన్నారు.

# దీక్షా దివాస్‌ను విజయవంతం చేయాలి

**నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**

**కట్టంగూర్, నవంబర్ 24, ప్రభాతవార్త,** ఈ నెల 29వ తేదీన జరిగే దీక్షా దివాస్ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. ఈమేరకు ఆయన కట్టంగూర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 29న దీక్షా దివాస్ సందర్భంగా అన్ని మండల కేంద్రాల్లోనీ ప్రధాన కూడళ్లలో ఫ్లెక్సీలు బ్యానర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. దీక్షా దివాస్ సందర్భంగా కెసిఆర్ గారు చేసిన ఉద్యమ పోరాటం, గత పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు గుర్తు చేయాలని ఆయన సూచించారు. తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడో అన్న తెగువతో నాలుగు కోట్ల మందిని ఏకం చేసి, కాశ్మీర్ నుండి కన్యా కుమారి వరకు అన్ని రాజకీయవ్యవస్థలను ఒప్పించి మెప్పించి కుల మతాలకు అతీతంగా ఏకం చేసిన దీక్షా దివాస్ ప్రాముఖ్యతను ప్రజల్లోకి తీసుకెళ్లాలని చిరుమర్తి పిలుపు నిచ్చారు. నకిరేకల్ మండల శ్రేణులు బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో కేసీఆర్ గారు మంజూరు చేసిన 100 పడకల ఆసుపత్రి వద్ద కేసీఆర్ గారి ఫోటోకి పాలాభిషేకం చెయ్యాలని పిలుపు నిచ్చారు. కట్టంగూరు మండల శ్రేణులు అయిటిపాముల లిఫ్ట్ వద్ద కెసిఆర్ గారి ఫోటోకి పాలాభిషేకం చేసి అనంతరం పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేయాలని తెలిపారు. నార్కట్ పల్లి,



రామన్నపేట మండల ప్రజలు సెంట్రల్ లైటింగ్ డివైర్డర్స్ వద్ద కేసీఆర్ గారి ఫోటోకి పాలాభిషేకం చేసి, ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ చేయాలని తెలిపారు. చిట్యాల, కేతేపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు మండల కూడళ్లలో కేసీఆర్ గారి ఫోటోకి పాలాభిషేకం చెయ్యాలని చిరుమర్తి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కట్టంగూరు మాజీ జెడ్పిటిసి తరాల బలరామ్, నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నరసింహ, మాజీ వైస్ ఎంపీపీ గడుసు కోటిరెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి వడ్డె సైదిరెడ్డి, మండల పార్టీ నాయకులు పెద్ది బాల నరసింహ గౌడ్, బీరెల్లి ప్రసాద్, వడ్డే ఏసీ సైదిరెడ్డి, తవిడబోయిన భవానీ, దాసరి సంజయ్ బాబు, నకిరెకంటి నరసింహ, పనస సైదులు, అంతటి శ్రీను, పోగుల నరసింహ, పోగుల సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డలకు చీరలు పంపిణీ

**నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**

**కట్టంగూర్, నవంబర్ 24, ప్రభాతవార్త,**కట్టంగూర్ మండల కేంద్రంలోని మండల తహశీల్దార్ కార్యాలయంలో మండలానికి సంభంధించిన ఇందిరా మహిళా శక్తి చీరలను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొద్దిగా ఆలస్యం ఐనా తెలంగాణ ఆడబిడ్డలకు నాణ్యతతో కూడిన చీరలను పంపిణీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో హామీ ఇచ్చారని, దానికి అనుగుణంగా ఇచ్చిన మాట ప్రకారం పేదింటి ఆడబిడ్డకు ఈరోజు చీరలు పంపిణి చేస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యం అంటేనే పేదల రాజ్యమని, స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని చెప్పారు. మహిళలను ఆర్థిక బలోపేతం చేసేందుకు ఈ ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందన్నారు. గత బిఆర్ ఎస్ ప్రభుత్వ పది సంవత్సరాల పాలనలో 8 లక్షల కోట్లు అప్పు చేశారని,అభివృద్ధి మాత్రం జీరో చేశారన్నారు. రానున్న స్థానిక సౌంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఈ ప్రభుత్వానికీ బాసటగా నిలిచి గ్రామాల్ని మరింత అభివృద్ధి వైపు మళ్లేలే మనకు మనమే తొడ్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ ఆర్డిఓ ఆశోక్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ గుత్తా మంజుల మాధవ్ రెడ్డి, తహసిల్దార్ పుష్పలత, ఎంపీడీవో పెరుమాళ్ళ జ్ఞాన ప్రకాష్ రావు, మాజీ జెడ్పిటిసిలు మాద యాదగిరి, సుంకరబోయిన నరసింహ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్య గౌడ్, అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# కంటి వైద్య శిబిరాన్ని విద్యార్థినీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

*వలిగొండ నవంబర్ 24 ప్రభాతవార్త :*

ఉచిత కంటి వైద్య శిబిరాన్ని విద్యార్థినీ విద్యార్థులు సద్వినియోగం చేసుకుని కంటి సమస్యల నుండి విముక్తి పొందాలని ప్రధానోపాధ్యాయురాలు పావని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. సోమవారం గొల్లెపల్లి జిల్లా పరిషత్ లేకపోతే పాఠశాల, నెమలి కాల్వ ప్రాథమిక పాఠశాలలో దివిస్ లేబరేటరీ సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశాయడం జరిగింది. ఈ సందర్భంగా 120 మంది విద్యార్థినీ విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ దివిస్ లేబరేటరీ వారు పిల్లలకు బ్యాగ్స్, స్నాక్స్, నోట్ బుక్స్ అందివ్వడం గ్రామాలలో మౌలిక వసతులతో పాటు విద్యార్థుల ఆరోగ్యం పట్ల




శ్రద్ధ వహించడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా యాజమాన్యానికి ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు జయంత్ కుమార్, శివ, ఉపాధ్యాయులు నరసయ్య, జ్యోతి, సుజాత, వైద్య సిబ్బంది, దివిస్ ప్రతినిధులు సాయి కృష్ణ, వెంకటేశ్వర్లు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను ఉన్నత స్థానంలో ఉంచడం ప్రభుత్వ లక్ష్యం

*వలిగొండ నవంబర్ 24 ప్రభాతవార్త :*

మహిళలను ఉన్నత స్థానంలో ఉంచడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని భువనగిరి శాసనసభ్యులు కుంబం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక సాయి గణేష్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఆడపడుచులకు చీరలను పంపిణీ చేసి మాట్లాడుతూ మహిళల సాధికారత దిశగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ముందడుగు వేస్తుందని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడపడుచుకు చీరను అందిస్తామని ఎవరు దిగులు చెందవద్దని అన్నారు. ఆడపడుచుల అభివృద్ధి కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు.



ఈ కార్యక్రమంలో భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, తాసిల్దార్ దశరథ, ఎంపీడీవో జలంధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా నాయక్, ఏపీఎం అంజయ్య, మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు కంకల కిష్టయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల భీమా పెంపు

జిల్లా కలెక్టర్ హనుమంతరావు.

*యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త*

: భవన, ఇతర నిర్మాణ కార్మికులకు సంబంధించిన బీమా పెంచడం జరిగిందని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు తో కలిసి జిల్లా కలెక్టర్ బీమా పెంపు సంబంధిత గోడ ప్రతులను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ లేబర్ డిపార్ట్మెంట్ అరుణ, ,జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి,



అసిస్టెంట్ కార్మిక శాఖ అధికారి మొయిజుద్దీన్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఎస్సి కమిషన్ కి ఫిర్యాదు

*మిర్యాలగూడ. నవంబర్ 24 ప్రభాతవార్త*



కులం పేరుతో దూషించి హత్యాయత్నం చేసి పంట పొలాన్ని కోసుకెళ్ళిన వారిపై చర్యలు తీసుకోవాలని, మిర్యాలగూడ మండలం యాదగిరి పల్లి గ్రామానికి చెందిన రామాంజి జ్యోతి రాష్ట్ర ఎస్సి ఎస్టీ కమిషన్ కి ఫిర్యాదు చేసినట్లు సోమవారం తెలిపింది. యాద్గార్పల్లి గ్రామ శివారులో సర్వే నెంబర్ 129/73 లో వారసత్వంగా వచ్చిన 0.34 గుంటల భూమిని సాగు చేస్తున్నట్లు పేర్కొంది. కాగా గ్రామానికి చెందిన ఇరగదిండ్ల నాగమ్మ, ఇరగదిండ్ల నాగేష్, ఇరగదిండ్ల అనురాధ, కుంచం దేవి అనే నలుగురు మరో 10 మంది కిరాయి గుండాలతో కలిసి దౌర్జన్యంగా నన్ను నా కొడుకును కొట్టి మా పంట పొలాన్ని కోత మిషన్ తో దౌర్జన్యంగా కోసుకెళ్ళినట్లు పిర్యాదు చేసింది. నాపై నా కొడుకు పై హత్య యత్నం చేసి పంట పొలాన్ని దొంగతనంగా కోసుకొని పోయిన వారిపై ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చట్ట రిత్యా తీసుకోవాలని ఆమె కోరింది.

## కాళికాదేవి ఆలయ కమిటీ చైర్మన్ గా విద్యాదరా చారి.

..చింతపల్లి(పి.ఏ. పల్లి) నవంబరు 24(ప్రభాత వార్త: మండల పరిధిలోని అంగడి కుర్మపల్లి గ్రామంలో ఆదివారం శ్రీ కాళికాదేవి వడి బియ్యం కార్యక్రమాన్ని దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం డా "ముంజంపల్లి విద్యాదరా చారి ని రెండవ సారి దేవస్థాన చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తన కార్యవర్గ సభ్యులను నియమించుకునే అధికారం నూతనంగా తిరిగి ఎన్నికైన చైర్మన్ కే అప్పగిస్తూ కుల సమూహంలో తీర్మానించారు. నూతంగా ఎన్నికైన చైర్మన్ కు జగన్మాత దివ్య ఆశీస్సులు ఎల్లవేళలా వుండాలని, గ్రామస్థులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు..

# డీలర్ షాప్ ఇంటర్వ్యూ లు వాయిదా

*మిర్యాలగూడ, నవంబర్ 24 ప్రభాతవార్త*

స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్స్ దృష్ట్యా నేడు జరగాల్సిన డీలర్ షాప్ ఇంటర్వ్యూ లు తాత్కాలికంగా వాయిదా వేసినట్లు సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అడవిదేవులపల్లి మండలము బాల్నే పల్లి, మిర్యాలగూడ మండలములోని చింతపల్లి గ్రామాల ప్రభుత్వ చౌక ధరల దుకాణ డీలర్ల ఎంపిక కోసం 22న రాత పరీక్ష జరిగింది. 80 మార్కుల రాత పరీక్ష అనంతరం మార్కుల తో పాటు ఇంటర్వ్యూ ప్రతిపదికన డీలర్ ఎంపిక ప్రక్రియ జరగాల్సి ఉండగా వాయిదా వేశారు.

# ఇందిరా మహిళా శక్తి చీరలు మహిళల ఆత్మ గౌరవానికి ప్రతీక



*..నవంబర్ 24 ప్రభాతవార్త*

తిప్పర్తి ఇందిరా మహిళా శక్తి చీరలు మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక అని నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్. పిఎసిఎస్ చైర్మన్ పాశం సంపత్ రెడ్డి తిప్పర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం సుధీర్ అన్నారు సోమవారం తిప్పర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో. ఏపిఎం సంకు హరి కుమార్ .ఆధ్వర్యంలో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు . మహిళా సంఘాల్లో ఉన్న మహిళల తో పాటు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి చీరలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు . ప్రతి కుటుంబానికి ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలు చేరుతున్నాయని అన్నారు . ఫ్రీ బస్. సన్న బియ్యం. ఉచిత విద్యుత్. గ్యాస్ సిలిండర్ లో సబ్సిడీ .రైతు రుణమాఫీ. రైతు భరోసా . ఈ సంక్షేమ పథకాలతో ప్రతి రైతుకు ప్రతి ఇంటికి మేలు జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో తిప్పర్తి మాజీ సర్పంచులు జాకటి మోషా. రొట్టెల రమేష్. మాజీ ఎంపీటీసీలు పల్లె ఎల్లయ్య. కిన్నెర అంజయ్య. నలపరాజు శ్రీనివాస్. మహిళా సంఘాల సభ్యులు మహిళలు తదితరులు

## భువనగిరి వార్త

# మేడి గోపాల్ దశదినకర్మలో పాల్గొన్న మాజీ ఎంపీటీసీ వేమవరం సుధీర్ బాబు

*రామన్నపేట, నవంబర్ 24 ప్రభాతవార్తమండలం*



మండలంలోని ఉత్తటూరు గ్రామానికి చెందిన మేడి గోపాల్ దశదినకర్మకు సోమవారం జనంపల్లి మాజీ ఎంపీటీసీ వేమవరం సుధీర్ బాబు హాజరై గోపాల్ చిత్రపటానికి పూలమాలలు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారితో కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపి మనోధైర్యం కల్పించి ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కోళ్ల స్వామి, గ్రామ శాఖ అధ్యక్షుడు జెట్టి సైదులు, రైతు విభాగం మండల అధ్యక్షుడు జంగిలి నరసింహ, బి.ఆర్.ఎస్ మండల ఉపాధ్యక్షుడు కోళ్ల కిషన్, నాయకులు పోనుగుటి శ్రీనివాసరావు, బందెల నరసింహ, మేడి రాజు, బందెల లింగస్వామి, భైరబోయిన వీరస్వామి, మల్లె పోయిన వెంకన్న, మేడి యాదయ్య, కోళ్ల కిష్టయ్య, మేడి రామచంద్రం తదితరులు పాల్గొనడం జరిగింది

# మంగళ్ళ మైసమ్మ ఆలయం వద్ద గది నిర్మాణానికి భూమి పూ

*బీబీనగర్, నవంబర్ 24 ప్రభాతవార్త*



:మండలంలోని కొండమడుగు మెట్టు వద్ద గల శ్రీ మంగళ్ళ మైసమ్మ ఆలయం వద్ద సోమవారం గది నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. సయ్యద్ హైదర్ హుస్సేన్ ఆజాద్ సహకారంతో నిర్మించనున్న గదికి మాజీ జెడ్పిటిసి భాషబోయ్న పెంటయ్య నిర్మాణ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ చైర్మన్ గాండ్ల బాలరాజు, మాజీ సర్పంచ్ కడెం లత రాజేష్ బాబు,ఉప సర్పంచ్ రంగ కృష్ణవేణి గోపాల్ గౌడ్,మాజీ సర్పంచ్ శివగల ఇస్తారి, మాజీ ఎంపీటీసీలు దేశం ముత్యాలు గౌడ్,కడెం చంద్రశేఖర్, మాజీ దేవస్థాన కమిటీ చైర్మన్ లు గార్లపాటి కృష్ణమూర్తి గుప్తా, బండమీది జంగయ్య గౌడ్, జల్లి అంజయ్య, దేవస్థానం కోశాధికారి ఆడెపు ఆంజనేయులు,మాజీ ఉపసర్పంచ్ కడెం సాయిలు, మాజీ డైరెక్టర్ చీర ఐలయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పంజాల ఆంజనేయులు గౌడ్,బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కనకపోయిన రాజ మల్లేష్, గ్రామ పెద్దలు ఎరుకలి బిక్షపతి గౌడ్ బత్తుల శ్రీనివాస్ గౌడ్ మొరగరం పాండు,కడెం జంగయ్య ఆరు ముండ్ల జాంగిర్, ఆకుల శేషు హనుమంతరావు,పంజాల పెద్ద శ్రీనివాస్ గౌడ్,భువనగిరి స్వామి గౌడ్,కడెం జంగయ్య, వట్నాల వెంకటేష్ ఉప్పల ఈశ్వర చారి, ఎరుకల రవి గౌడ్, ఆలయ ప్రధాన అర్చకులు ఆంజనేయ శర్మ తదితరులు పాల్గొన్నారు

# తిప్పర్తి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం బస్తాలు మాయం

నవంబర్ 24 ప్రభాత వార్త తిప్పర్తి కేంద్రంలోని సబ్ మార్కెట్ యార్డులో పిఎసిఎస్ కొనుగోలు కేంద్రంలో రైతు భైరగొని సతీష్ ఆదివారం రోజు తన ధాన్యం కాంట వేయగా 201 బస్తాలు రైతు లెక్కపెట్టుకొని హమాలీలకు నిర్వాహకులకు చెప్పడం జరిగింది. మరుసటి రోజు సోమవారం లారీ లోడు వేస్తు ఉన్నారని ఎల్లగా ధాన్యం బస్తాలు 180 ఉన్నవి దీంతో 21 బస్తా ధాన్యం లేకపోవడంతో నిర్వాహకులకు ఫిర్యాదు చేశారు రైతుకు సుమారు 20 వేల రూపాయల నష్టం జరిగిందని రైతు భైరగోని సతీష్ తెలిపాడు సంబంధిత మార్కెట్ యార్డులో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు

## చట్టాన్ని అమలు పరచడంలో ఎలాంటి అలసత్వం చూపరాదు

సూర్యాపేట, నవంబర్ 24, ప్రభాతవార్త:

ప్రతి సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో గ్రీవెన్స్ డే, ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ, నరసింహ తెలిపారు. ఫిర్యాదిదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించి, ఫిర్యాది సమస్యను తెలుసుకుని పోలీస్ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. చట్టాన్ని అమలు పరచడంలో ఎలాంటి అలసత్వం చూపరాదని, ప్రతి కేసును పారదర్శకంగా ఇన్వెస్టిగేషన్ చేయాలని పోలీస్ అధికారులకు లకు సూచించడం జరిగింది. గ్రీవెన్స్ డే



ద్వారా వచ్చిన ఫిర్యాదుల స్థితిని ఎప్పటికప్పుడు సమీక్షి స్తూ, ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని ఎస్పి అన్నారు.

# మిర్యాలగూడ వార్త

## మహిళా అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

నూతనకల్.. నవంబర్ 24 ప్రభాతవార్త..

మహిళా అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధసుధాకర్ రెడ్డి లు పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలను అన్ని రంగాలలో బలోపేతం చేయాలనే సంకల్పంతో వారికి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత నిస్తుందని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంతో ప్రభుత్వం మహిళలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలో చీరల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ శశికళ,



పంచాయతీ కార్యదర్శులు సత్యవతి, శర్మ, ఏపిఎం వెంకట్ రెడ్డి, బొద్దుపల్లి అంజయ్య, వివోఏలు కందుకూరి భాగ్యలక్ష్మి గు, కాసర్ల అనిల్, ఇరుగు శ్రీలత, కళ్లెం సునీత, లింగాల సత్తయ్య, చలిగంటి పద్మ, సంఘబంధం అధ్యక్షురాలు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల అభివృద్ధి కీ ప్రభుత్వం కృషి

మాడుగులపల్లి, నవంబర్ 24ప్రభాత వార్త



మత్స్యకారుల అభివృద్ధి కొరకు, ప్రభుత్వం కృషి చేస్తుందని, జిల్లా మత్స్యశాఖ అధికారుల సహకారం తో ఇందుగుల గ్రామంలో 60 నుంచి 70 వేల చేప పిల్లలను చెరువులో వదలడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్టు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. చేపల పెంపకం తో మత్స్యకారులకు ఉపాధితో పాటు, ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ప్రోత్సాహంగా ఉంటుందని మాట్లాడారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఇంద్రా రెడ్డి, మైనారిటి నాయకులు పాషా, జగన్ రెడ్డి, నగేష్ మత్స్యకారులు తదితరులున్నారు.

## ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు.

.బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించిన నిందితుడి రూ.2 లక్షల పూచీకత్తు జప్తు

మోతె నవంబర్ 24 ప్రభాత వార్త..

మోతె పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇసుక అక్రమ రవాణా కేసులో నిందితుడి బైండోవర్ పూచీకత్తు మొత్తాన్ని ప్రభుత్వ ఖాతాలో జమ చేసినట్లు మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి తెలిపారు. బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించినందుకు నిందితుడైన హైదరాబాద్ లోని వనస్థలిపురం ప్రాంతానికి చెందిన కేసారం జితేందర్ రెడ్డి నుండి రూ.2 లక్షలు జప్తు చేసినట్లు వివరించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈ సంవత్సరం మే నెలలో మోతె పోలీసులు అక్రమ ఇసుక రవాణా చేస్తున్న లారీని పట్టుకొని కేసు నమోదు చేశారు. నిందితుడు మళ్లీ ఇలాంటి నేరాలకు పాల్పడకుండా ఉండేలా రూ.2 లక్షల పూచీకత్తుతో మండల ఎమ్మార్వో వద్ద బైండోవర్ చేశారు. అయితే బైండోవర్ కాలపరిమితి కొనసాగుతున్నప్పుడే మళ్లీ నిందితుడు అక్రమ ఇసుక రవాణాకు పాల్పడ్డాడు. దీంతో జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు, మోతె తహశీల్దార్ ఉత్తర్వుల ప్రకారం నిందితుడి పూచీకత్తు మొత్తాన్ని ప్రభుత్వ ఖాతాలో జమ చేసినట్లు సిఐ రామకృష్ణారెడ్డి తెలిపారు. సత్ప్రవర్తన కోసం అమలు చేసే బైండోవర్ నిబంధనలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే, ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవని, పూచీకత్తు మొత్తాన్ని జప్తు చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## నేడు ప్రత్యేక పశువైద్య శిబిరం

మాడుగులపల్లి, నవంబర్ 24ప్రభాత వార్త



పశు సంపదను, కాపాడు కొంటూ, పశు సంపదను పెంపొందించుటలో, మేలు జాతి పశుసంపదను పెంపొందించుటకు, ఎంతో కృషి చేసిన, గర్భకోశ శస్త్ర చికిత్సలో అపార అనుభవం గల పశు సంవర్ధకశాఖ మాజీ జె డి, డాక్టర్ వి కే శర్మ, మంగళవారం చెరువుపల్లి గ్రామంలో నిర్వహించనున్న ప్రత్యేక పశువైద్య శిబిరం లో పాల్గొననున్నందున, మండలంలోని పాడి రైతులు, పశు పోషకులు, అధిక సంఖ్యలో పాల్గొనాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ వినయ్ కుమార్ రైతులను కోరారు.

## సైబర్ నేరాలపై పోలీస్ కళాబృందం అవగాహన

జాజిరెడ్డిగూడెం నవంబర్ 24 (ప్రభాత వార్త)



సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు అర్వపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియమాలు, డ్రగ్స్ దుష్ప్రభావాలు, రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ఐ ఈట సైదులు గారి ఆధ్వర్యంలో పోలీస్ కళాబృందం విద్యార్థులకు విపులంగా అవగాహన కల్పించింది. ఎస్ఐ సైదులు మాట్లాడుతూ, ఎస్పీ నరసింహ నాయకత్వంలో షీ టీమ్స్, డ్రగ్స్ నియంత్రణ, సైబర్ నేరాల నివారణ, రోడ్డు ప్రమాదాల తగ్గింపుపై కఠిన చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. విద్యార్థులు ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని, సైబర్ మోసగాళ్లకు వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ ఖాతా నెంబర్లు, ఏటీఎం పాస్‌వర్డ్‌లు, ఓటీపీ వంటి సమాచారాన్ని ఇవ్వొద్దని హెచ్చరించారు. మెసేజ్‌లలో వచ్చే తెలియని బ్లూ లింకులు క్లిక్ చేయవద్దని సూచించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలన్నారు. వేధింపుల ఘటనలు చోటుచేసుకుంటే 100 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. మహిళలు, ఆడపిల్లలపై వేధింపులు జరిగితే సూర్యాపేట షీ టీమ్ నంబర్ 8712686056కు తెలియజేయాలని, సమాచారం గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫోటోలను డీపీగా పెట్టవద్దని, తెలియని లింకులు క్లిక్ చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలనిపిలుపునిచ్చారు. తరువాత పోలీస్ కళాబృందం సభ్యులు పాటలు, సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా సైబర్ నేరాలు, డ్రగ్స్ దుష్ప్రభావాలపై విద్యార్థులకు అవగాహనకల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి, ఉపాధ్యాయులు మధుకర్, వ్యాయామ ఉపాధ్యాయులు మల్లేశం, కానిస్టేబుళ్లు రమణ, గోపయ్య, మణికుమార్, కళాబృందం ఇంచార్జి యల్లయ్య, సభ్యులు చారి, సత్యం, కృష్ణ, నాగార్జున, గురులింగం, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్వపల్లి సర్పంచ్ స్థానం ఎవరిని వరించునో.

జాజిరెడ్డిగూడెం నవంబర్ 24 (ప్రభాత వార్త)

జాజిరెడ్డిగూడెం మండలంలోని అర్వపల్లి గ్రామ పంచాయతీ సీతారాంపురం, పర్సాయపల్లి స్టేజితో కలిపి సుమారు 2500 జనాభా ఉంది. ఇందులో 60 నుంచి 70 శాతం వరకు బీసీ ఓటర్లు ఉండగా, 15 శాతం ఎస్సీ, మిగిలినవి ఇతర కులాల ఓటర్లు ఉన్నారు. ముఖ్యంగా ముదిరాజ్ సమాజం ఒక్కదానే 40 వాటాతో బలమైన ఓటు బ్యాంక్‌గా నిలుస్తోంది. ఈ పరిస్థితుల్లో సర్పంచ్ రిజర్వేషన్ ఈసారి జనరల్‌గా నిర్ణయించడంతో గ్రామ రాజకీయాలు కొత్త మలుపు తిరిగాయి. రెండు దశాబ్దాల తర్వాత జనరల్ రిజర్వేషన్ రావడంతో జనరల్ కేటగిరీ అభ్యర్థులు భారీ ఉత్సాహం కనబరుస్తున్నారు. అయితే కులబలం ఎక్కువగా ఉండటంతో బీసీ అభ్యర్థులు, ముఖ్యంగా ముదిరాజ్ వర్గం కూడా పోటీకి సిద్ధమవుతోంది. దీంతో అర్వపల్లి సర్పంచ్ స్థానం సర్వసాధారణంగా కాకుండా ."రసరంగం"..గా మారింది. ఇప్పటికే గ్రామంలో జనరల్, బీసీ, ఎస్సీ వర్గాల నుండి పలువురు ఆశావహులు తమ సన్నిహితులతో, అనుచరులతో కలిసి సమీకరణాలు చేసుకుంటున్నారు. ఓటు బ్యాంకు, ఆర్థిక బలం, పార్టీ మద్దతు – ఈ మూడు అంశాలు ఈసారి పోటీలో కీలక పాత్ర పోనుండటంతో సీటు మరింత హాట్ కేక్‌గా మారింది. ఎవరికి ప్రజాబలం ఉంది? ఎవరు సమీకరణాలను బలంగా నిలబెట్టుకోగలరు? అర్వపల్లి సర్పంచ్ స్థానం ఎవరిని వరించునో గ్రామ ప్రజల్లో ఆసక్తి పెరుగుతోంది.

## ఇందిరమ్మ చీరల పంపిణీ

మోతే, నవంబర్ 24 ప్రభాతవార్త.



సోమవారం మండలము లోని నామవరం, రాఘవపురం ఎక్స్ రోడ్, సిరికొండ, హుస్సేనాబాద్, బుర్కచర్ల, గోల్ తండా, సర్వారం, విబలాపురం గ్రామాల్లో ఇందిరమ్మ చీరలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి మహిళలకు అందజేసారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీవో ఆంజనేయులు ,కిసాన్ కాంగ్రెస్ నాయకుడు ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి, లింగయ్య , కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు. గ్రామాల్లో చీరలు స్వీకరించిన మహిళలు హర్షం వ్యక్తం చేస్తూ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఇందిరమ్మ చీరల పంపిణి



మిర్యాలగూడ, నవంబర్ 24 ప్రభాతవార్త

మహిళా సమాఖ్య మహిళలకు తెలంగాణ ప్రభుత్వం అందించిన ఇందిరమ్మ మహిళా శక్తి చీరలను సోమవారం మండల పరిధిలో ని అన్ని గ్రామాలలో పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఏపీఎం గుంటి దిలీప్ కుమార్ మాట్లాడుతూ చేనేత ఉత్పత్తులను ప్రోత్సహించడంతో పాటు చేతి వృత్తుల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది అన్నారు. చీరల పంపిణీ కార్యక్రమంలో ఆయా గ్రామాల పరిధిలో నాయకులు మహిళా సంఘాలు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రం, ఐకెపి సెంటర్ ల పరిశీలన.

.నూతనకల్.. నవంబర్ 24 ప్రభాతవార్త.

.మండల పరిధిలోని దిర్సనపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రమును తహసిల్దార్ శ్రీనివాసరావు ఎంపీడీవో సునీత, ఎస్సై నాగరాజు లతో సోమవారం పరిశీలించారు. అనంతరం పెదనెమిల లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి కొనుగోలు వేగవంతం చేయాలని, పారదర్శకంగా కొనుగోలు చేసి ట్యాబ్ లో నమోదు ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, కొనుగోల కేంద్రాల నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఆర్డీవో కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయండి

హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 24, ప్రభాతవార్త

హుజూర్ నగర్ నియోజక వర్గంలోని పాలకవీడు మండలం లో గ్రామ పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్ల కేటాయింపులో భాగం గా ఒక్క సర్పంచ్ స్థానం కూడా బీసీకి కేటాయించకపోవడాన్ని నిరసిస్తూ ఈనెల 25 మంగళవా రం బీసీల కోసం హుజూర్ నగర్ ఆర్డిఓ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయా లని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యద ర్శి ధూళిపాళ ధనుంజయ నా యుడు బీసీ సంఘాల నాయకు లకు పిలుపునిచ్చారు సోమవా రం ఆయన హుజూర్నగర్ బీసీ హక్కుల సాధన సమితి కార్యాల యంలో ముఖ్య నాయకులతో కలిసి పాత్రికేయులతో మాట్లాడు తూ. మండలాన్ని యూనిట్ గా తీసుకొని బీసీలకు 22!! రిజర్వే షన్ కల్పించాల్సి ఉండగా 50!!



రిజర్వేషన్ మించకూడదు అన్న సాకుతో అన్ని గ్రామాలలో ఎస్సీ లకు ఎస్టిలకు రిజర్వేషన్లు 50!! వరకు నింపి మిగతా 50 శాతా న్ని జనరల్ చేయటంతో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని ఆరోపించారు. ఈ రిజర్వేషన్ విధానం వల్ల బీసీలు మరో 10 సంవత్సరాలు పాలకీడు మండ లం లో సర్పంచ్ అయ్యే అవకా శం లేకుండా చేసిన ఆర్డిఒ పై శాఖపరమైన చర్యలు తీసుకోవా లని ఆయన డిమాండ్ చేశారు. పాలక వీడు మండలంలోని అన్ని రాజకీయ పార్టీలు, బీసీ సంఘాల నేతలతో పాటు నియోజకవర్గ బీసీలందరూ బీసీలకు సమాన రాజకీయ న్యాయం అందించే రిజర్వేషన్ కోసం అండగా నిలబడాలని కోరారు. పాలకీడు మండల గ్రామ పంచాయతీ రాజకీయ రిజర్వేషన్ కోసం హైకోర్టుకు వెళ్లి రిట్ వేసేందుకు కూడా వెనుకాడ బోమని మొత్తం ఎన్నికల ప్రక్రియ ఆపేందుకు ప్రయత్నిస్తామని ఆ యన ఈ సందర్భంగా హెచ్చరిం చారు. రాష్ట్రంలో ఒకపక్క బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ ఉద్యమి స్తుంటే మండలంలో ఉన్న రిజర్వేషన్లు ఊడబీకే నిర్ణయం పట్ల ఉద్యమానికి సిద్ధమవుతా మని సిద్ధమవుతామని పాలకీడు రిజర్వేషన్ల విషయంలో జిల్లా కలెక్టర్ కూడా నైతిక బాధ్యత వహించాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లుట్ల కనకయ్య రావుల సత్యం, రామిశెట్టి కోటయ్య, శీలం రాంబాబులు ఉన్నారు

# మంత్రి ఉత్తమ్ కృషితో తీరనున్న ట్రాఫిక్ సమస్య

హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 24, ప్రభాత వార్త:

మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కృషితో నియోజకవర్గ కేంద్ర మైన హుజూర్ నగర్ లో రింగ్ రోడ్డు పూర్తయి ట్రాఫి క్ సమస్య తీరుతుందని టి పి సి సి మాజీ జాయిం ట్ సెక్రెటరీ ఎండి అజీజ్ పాషా, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా నాయకురాలు చావా కిరణ్మయి లు అన్నా రు. సోమవారం కాంగ్రెస్ నాయకులు రింగ్ రోడ్డు పనులను పరిశీ లించి మాట్లాడుతూ దశాబ్దాలు గా హుజూర్ నగర్ పట్టణం లో వాహనాల రద్దీ, ట్రాఫిక్ సమస్య పరిష్కారం కొరకు ఉంచుకొని 2013 సంవ త్సరంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గృహ నిర్మా ణ శాఖ మంత్రి గా రూ 25 కోట్ల తో ఔటర్ రింగ్ రోడ్డు పనులకు కు బడ్జెట్ మంజూరు చేయడం



జరిగిందన్నారు. 60 శాతం రోడ్డు పూర్తయిన తరుణం లో 2014 లో బి ఆర్ ఎస్ ప్రభుత్వం అధికా రం చేపట్టి పనులను నిర్లక్ష్యం చే యడం జరిగిందన్నారు. 2023 లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తిరిగి రింగ్ రోడ్డు పను లపై మంత్రి సమీక్ష చేసి మెరుగైన రవాణా సౌకర్యం ప్రజలకు కల్పిం చాలని రూ 5 కోట్లు నిధులు వెంటనే మంజూరు చేసి రింగ్ రోడ్డు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను కాంట్రాక్టర్లను ఆదేశించారని తెలిపారు. రింగ్ రోడ్డు పనులు 95 శాతం పూర్తి అయ్యాయ ని,కేవలం జంక్షన్ రోడ్లు పనులు మాత్రమే మిగిలి ఉన్నాయని త్వరలోనే అవి కూడా పూర్తి చేసి హుజూర్ నగర్ నగర్ నియోజక వర్గ ట్రాఫిక్ సమస్య ను పూర్తిస్థాయిలో పరిష్క రించి దుమ్ము ధూళీ లేకుండా హుజూర్ నగర్ ను పట్టణాన్ని తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు నియోజకవ ర్గాన్ని రాష్ట్రంలోని అభివృద్ధిలోకి తీసుకెళుతున్న మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నా రని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో జక్కుల మల్లయ్య, ఎంఎ అబ్దుల్ మజీద్, మన్సూర్ అలీ జక్కుల నశబయ్య, గంజి శివ బొడ్డు గోవిందరావు, పోతుల జ్ఞానయ్య, చావా సహదేవరావు, కోల మట్ట య్య, ముషం సత్యనారాయణ, బెల్లంకొండ వెంకట్ నారాయణ పి.రామ్మూర్తి రాయల వెంకటేశ్వ ర్లు, జాల గురవయ్య పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ గా కరుణాకర్

నేరేడుచర్ల నవంబర్ 24 ప్రభాతవార్త



నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన గ్రామానికి చెందిన చిలక రాజు కరుణాకర్ ను బిజెపి జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ గా బిజెపి జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారుఈ సందర్భంగా కరుణాకర్ మాట్లాడుతూ ,పార్టీ తనపై నమ్మకం తో తను నియమించినందుకునాకు అప్పగించిన బాధ్యతను రాబోయే పార్టీ ఇచ్చే ప్రతి పిలుపును విజయవంతం చేయడానికి కృషి చేస్తూ పార్టీబలవపైతానికితోడ్పడతానన్నారు, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను, కేంద్రం ప్రభుత్వం నిధులతో చేసే అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి ప్రచారం చేస్తామని అన్నారు, తన నియమించినందుకు జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డికి నియామకాని సహకరించిన జిల్లా మండల పట్టణ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు

## మానవసేవయే గొప్ప మాధవ సే

మేళ్లచెరువు నవంబర్ 24 ప్రభాతవా



గ్రామపంచాయతీ కా ర్యా ల య ం ల లో సోమవారం జరిగిన శ్రీ రామదూత చారిటబుల్ ట్రస్ట్ వారి నిరుపేదలకు ఉచితంగా దుప్పట్లు పంచే కార్యక్రమంలో తహసీల్దార్ రాజేందర్రెడ్డి మాట్లాడుతూ మానవసేవయే గొప్ప మాధవసేవ అని అన్నారు.చారిటబుల్ ట్రస్ట్ వారు చలికాలంలో నిరుపేదలకు ఉచితంగా దుప్పట్లను పంచే కార్యక్రమాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శిఅబ్దుల్ ఫరీద్ నిర్వాహకులు బాబా, పవిత్రమ్మ ,శిరీష, గంగమ్మ, కోటేశ్వరరావు ,లక్ష్మ మ్మ, చారి శంబిరెడ్డి ,నాగమణి పాల్గొన్నారు.

## పులిచెర్లలో మహిళలకు చీరలు పంపిణీ

పెద్దవూర నవంబర్ 24 ప్రభాత వార్త

మండల పరిధిలోని పులిచెర్ల గ్రామంలో మహిళల ఉన్నతితెలంగాణ ప్రగతి"లో భాగంగా"ఇందిరా మహిళా శక్తి చీరల గుండెబోయిన లక్ష్మయ్య, గ్రామ కార్యదర్శి నాగరాజు, గ్రామ శాఖ అధ్యక్షులు ఇంద్రకంటి వెంకట్ రెడ్డిలు మహిళలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రామలింగం, సత్యం, వెంకట్ రెడ్డి, నరసింహ, నాగరాజు, అంజి, శేఖర్, కంభంపాటి అంజి, శీను, రామకృష్ణ, ముత్యం రెడ్డి, శ్రీకాంత్, గణేష్, మహిళా సంఘం వివో ఏ పద్మ ,కార్యకర్తలు, పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా లో అంతరాయం

త్రిపురారం, నవంబర్ 24. ప్రభాతవార్త:

మిర్యాలగూడ విద్యుత్ ఉపకేంద్రం 220/132/33 కె.వి నుండి మాటూర్ ఫీడర్ లైన్ కు వచ్చే 33 కెవి ఇంటర్నల్ ఫోన్స్ ఏర్పాటు చేస్తున్నందున మండలంలోని మాటూరు నీలాయి గూడెం, దామచర్ల మండలంలో తిమ్మాపురం విద్యుత్ ఉప కేంద్రపాలి దామచర్ల మండలంలో తిమ్మాపురం విద్యుత్ ఉప కేంద్రపరిది లోని అన్ని ప్రాంతాలకు ఉదయం 10:30 నుండి మధ్యాహ్నాం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు మండల విద్యుత్ ఏఈఅ డావత్ బాలు తెలిపారు.

## జింక్ ఫుడ్ వద్దు.... సహజ సిద్ధ భోజనమే ముద్దు.

త్రిపురారం,నవంబర్ 24. ప్రభాతవార్త:

మానవాళి జీవన ప్రమాణాలను తగ్గించే జింక్ ఫుడ్ వినియోగాన్ని తగ్గించి తాజా పండ్లు కూరగాయలతో కూడిన పదార్థాలను భు జించి సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని జిల్లా పరిషత్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నూనె సత్యనారాయణ అన్నారు. సోమవారం విద్యార్థులు త మ దినచర్యలోపండ్లు తాజా కూరగాయల వినియోగంతో కలిగే ప్రయోజనాలను వివరించారు. చిన్న వయసులోనే కంటి చూపు మందగించడం, ఉభ కాయలుగా తయారు కావడంతో పాటు వివిధ రకాల రోగాలకు కారణమైన బయటి తినుబండారాలతో పాటు జం క్ ఫుడ్ వినియోగాన్ని తగ్గించాలన్నారు. ప్రిన్సిపల్ ఏం ఏ సలీం ను అభినందించారు. ఈ




## కలెక్టరేట్ ధర్నా,ముట్టడికి తరలి వెళ్లిన మాస్ లైన్ నేతలు



నేరేడుచర్ల నవంబర్ 24 ప్రభాతవార్త

సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు 6 గ్యారంటీల అమలు చేయాలని డిమాండ్ సోమవారం సూర్యాపేట కలెక్టరేట్ ముందు ధర్మ ముట్టడికి నేరేడుచర్ల సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో తరలి వెళ్లారు, తరలి వెళ్లిన వారిలోహుజూర్ నగర్ నియోజకవర్గ కార్యదర్శి వాసపల్లయ్య, టియుసిఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ హుస్సేన్, డివిజన్ కమిటీ సభ్యుడు వాస కరుణాకర్ పిఓడబ్ల్యూ జిల్లా సభ్యులు చంద్రమైన లక్షి ్మ రేష్మ శ్యామల, పి ఓ డబ్ల్యు మండల, పట్టణనాయకులు మరియమ్మ మల్లేశ్వరి, డివిజన్ నాయకులు బైరం ఆనంద్, గోపి ఫిలిప్స్ బాలస్వామి పర్వీన్ కృష్ణమ్మ నా

## ఘనంగా శ్రీస్వయంభు శివలింగమునకు రుద్రాభిషేకములు

మేళ్ళచెర్వు నవంబర్ 24 ప్రభాత వా



స్థానిక శ్రీఇష్ట కామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వర స్వామి వారి ఆలయంలో సోమవారం సందర్భంగా శ్రీస్వయంభు శివలింగమునకు ఏకాదశ మహన్యస పూర్వక రుద్రాభిషేకములు బిళ్వ అర్చనలు, మంగళహారతులు, గోమాతకు పూజలు, దైవనామ స్మరణ భజనలు, గుడిసేవలు, అన్నప్రసాద వితరణ అనేక ఆరాధనలు, విశేష పూజలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కార్యనిర్వాహణ అధికారి నాగెళ్ళ శంభిరెడ్డి, చైర్మన్ చాగంరెడ్డి, శంభిరెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధన శర్మ, శివధనుంజయ శర్మ కూన్రెడ్డి, కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డితో పాటు ధర్మకర్తలు అధిక సంఖ్యలు భక్తులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఎన్నికలపై ఈసీ కి పిర్యాదు

పాలకవీడు,నవంబర్,24,ప్రభాతవార్త



పాలకీడు మండలంలో సర్పంచ్ ఎన్నికల రిజర్వేషన్లను వెంటనే నిలిపెయాలని నక్క శ్రీనివాస్ అనే సామాజిక కార్యకర్త రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కు ఫిర్యాదు చేసారు.మండలంలోని మొత్తం 22 గ్రామపంచాయతీలు ఉండగా అందులో ఒక గ్రామ పంచాయతీకి కూడా బీసీలకు రిజర్వేషన్ కేటాయించలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు.బీసీ జనాభా అధికంగా ఉన్న చోట్ల కూడా జనరల్ రిజర్వేషన్లు కేటాయించడంతో బీసీలకు తీవ్రంగా అన్యాయం జరిగిందని అయన లేఖలో రాసుకొచ్చారు. .జీవో 46 ప్రకారం రొటేషన్ పద్ధతుల్లో రిజర్వేషన్ కేటాయింపు జరగలేదని,బీసీ డెడికేషన్ కమిటీ నివేదిక ప్రకారం బీసీలకు రిజర్వేషన్ లను కేటాయించలేదను తెలిపారు.వెంటనే ఈ రిజర్వేషన్లను నిలుపుదల చేస్తూ పునర్పరిశీలన చేసి కొత్త రిజర్వేషన్లను కేటాయించాలి లేఖలో కోరారు.లేని పక్షంలో రాష్ట్ర హైకోర్టును ఆశ్రయిస్తానని స్పష్టం చేశారు.

## నేడు ధాన్యం ఆరబెట్టే యంత్రం ప్రదర్శ

నేరేడుచర్ల నవంబర్ 20 ప్రభాతవార్త

నేరేడుచర్లవ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయము ఆవరణలో ఈ నెల 25 న మంగళవారం మధ్యాహ్నాము 12:30గంట లకు ధాన్యం ఆరబెట్టే యంత్రము పని తీరుపై రైతులకు అవగాహన కోసం టెక్నీషియన్ చే ప్రదర్శన నిర్వహించనున్నట్లు మార్కెట్ కమిటీ కార్యదర్శి సన్నీ సోమవారం తెలిపారు, ఈ ప్రదర్శనను నేరేడుచర్ల, పాలకవీడు మండలాల రైతులు వీక్షి ంచి సద్వినియోగం చేసుకోవాలని కోరారు

# ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ మహోత్సవం...

*. రాజాపేట, నవంబర్ 24, ప్రభాతవార్త :*

రాజాపేట మండల కేంద్రానికి చెందిన మాల ధారణ భక్తుడు నమిల నరేష్ గౌడ్, నమిల కేదారి కుటుంబ సభ్యులు అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవ కార్యక్రమాన్ని సాంప్రదాయంగా, ఘనంగా నిర్వహించారు. సోమవారం ఎన్. కె. ఫంక్షన్ హాల్ లో ఈ కార్యక్రమం ఉదయం నుంచి సాయంత్రం వరకు అద్భుతంగా జరిగింది. వందలాదిమంది అయ్యప్ప మాలధారణ భక్తులు వివిధ ప్రాంతాల నుండి ఈ పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అయ్యప్ప స్వామిని కొలుస్తూ ప్రత్యేకంగా భక్తి పాటలు పాడారు. శ్రీ స్వామివారికి పంచామృతాభిషేకాలు, వివిధ రకాల పుష్పాలతో అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. వారిని వివిధ రకాల పూలతో అందంగా అలంకరించారు. కేరళలోని అయ్యప్ప స్వామి దేవాలయం వద్ద జరిగిన విధంగానే పలు కార్యక్రమాలను శాస్త్రబద్ధంగా నిర్వహించారు. శ్రీ స్వామివారి పల్లకి సేవ, ఆభరణాల ఊరేగింపు ఇతర కార్యక్రమాలను అద్భుతంగా జరిపారు. శ్రీ స్వామివారి నామస్మరణతో ప్రాంతమంతా



మారుమోగింది. భక్తుల జయ జయ ద్వానాలతో స్వామిని కొలిచారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ, సామూహిక అన్నప్రసాద భిక్షా కార్యక్రమం జరిగింది. నమిల కేదారి, నరేష్ కుటుంబ సభ్యులు అయ్యప్ప మాల ధారణ భక్తులకు పాద పూజ చేశారు. కె.ఆర్. శివశంకర్, చంద్ర గాని జహంగీర్ గౌడ్, సంగ్నె మల్లేశం, అజయ్ గురుస్వామి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. పాల్గొన్న మాలాధారణ భక్తులు ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేసి జన్మ ధన్యమైనట్లుగా భావించారు. కార్యక్రమాన్ని నిర్వహించిన నమిల కేదారి నరసమ్మ దంపతులు అయ్యప్ప మాల ధారణ భక్తుడు నమిల నరేష్ గౌడ్ తీర్థ ప్రసాదాలు అందజేశారు. అందరికీ కేదారి నరసింహా గౌడ్ దంపతులు కృతజ్ఞతలు చెప్పారు. మొదటగా చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ చే నర్సమ్మ కేదారి దంపతులు హోమం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని మరింత ఆరోగ్యంగా ఆర్థికంగా ఉండాలని కోరుకుంటున్నట్లు వారు చెప్పారు. పలువురు ప్రముఖులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆలయ ట్రస్టు అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు నమిల కేదారి నరేష్ లను బెజుగం రాజేశ్వర్, మార్త జగదీశ్వర్లు శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు చెప్పారు. కార్యక్రమంలో ముఖ్య ఘట్టాలు 18 మెట్ల పై జ్యోతి ప్రజ్వలన, ఆభరణాల ఊరేగింపు పల్లకి సేవ లతోపాటు పలు ఘట్టాలను తిలకించిన భక్తులు నృత్యాలు చేశారు. స్వామిని స్మరిస్తూ పులగించి పోయారు. కార్యక్రమం సందర్భంగా ఎన్. కె. కన్వెన్షన్ హాల్ పూలమాలలతో అందంగా అలంకరించారు.


# యాదగిరి లక్ష్మి నరసింహ స్వామి ని దర్శించుకున్న మంత్రికోమటిరెడ్డి

*యాదగిరిగుట్ట,నవంబర్ 24,ప్రభాతవార్త:*

యాదగిరిగుట్ట లక్ష్మి మనరసింహ స్వామిని దర్శించుకున్న రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ రాష్ట్ర మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.వారికి యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత్ రావు, అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు స్వాగతం పలికారు .వీరికి ఆలయ సిబ్బంది ఆలయ సంప్రదాయ ప్రకారం స్వాగతం పలికి అర్చకులు వేదాశీర్వచనం చేసారు. ఆ పై



దేవస్థాన ఈవో వారికి స్వామి వారి చిత్ర పట్టాన్ని, ప్రసాధాని అందించారు. ఈ కార్యక్రంలో, జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్,



తహసీల్దార్, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

# కొండపైన డార్మెంట్రీ హాల్స్.. టెంపుల్ సిటీలో గెస్ట్ హౌస్ లు

**.. అభివృద్ధిపై దేవస్థానం ఈవో ఎస్ వెంకట్రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్**

**.. పెండింగ్ బిల్లులకు తక్షణమే చెల్లింపులు**

**.. భక్తుల సదుపాయాలకు మాస్టర్ ప్లాన్ : మంత్రి కోమటిరెడ్డి**

*యాదగిరిగుట్ట, నవంబర్ 24, ప్రభాతవార్త:*

రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సోమవారం దేవస్థానమునకు విచ్చేసి ప్రెసిడెన్సియల్ సూట్ అతిథి గృహం లో ఆలయ అభివృద్ధి పనులకు సంబంధించి , భక్తుల వసతి, సదుపాయాలకు సంబంధించి ఈవో వెంకట్రావు, జిల్లా కలెక్టర్ హనుమంత రావు ,ఇంజనీరింగ్ అధికారులచే రివ్యూ ఏర్పాటు చేసి సమీ క్షి ంచారు.ఈ రివ్యూలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎస్ వెంకట్రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఏర్పాటు చేసారు. సదుపాయాలు అభివృద్ధి



పనులకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ సందర్భంగా మంత్రి దేవస్థానమునకు సంబంధించి బకాయిలు పెండింగ్ ఏమీ ఉన్న పూర్తి వివరములతో నివేదిక అందజేయాలన్నారు.అభివృద్ధికి సంబంధించి బకాయ బిల్లులను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి వెంటనే క్లియర్ చేయిస్తానని తెలియజేశారు .అదే మాదిరిగా కొండపైన భక్తులు నిద్రచేయుటకు పూర్తిస్థాయిలో డార్మెటరి హల్స్ నిర్మాణము , టెంపుల్ సిటీలో దాతల ద్వారా నిర్మాణం చేయబడు అతిథి గృహాలకు సంబంధించి, పెండింగ్ లో యున్న పనులకు సంబందించి , సోలార్ ద్వారా విద్యుత్ ఏర్పాటుకు సంబందించి ప్రణాళికలు రూపొందించి వెంటనే సమర్పించుటకు తెలియజేశారు.ఈ ప్రణాళికల ప్రకారం గా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి బడ్జెట్ కూడా శాంక్షన్ చేయించి అభివృద్ధి పనులన్నీ పూర్తయ్యేలా పూర్తయ్యేటట్లు చూస్తానని తెలియజేశారు. అధిక సంఖ్యలో భక్తులకు అన్న దానం అందిచుట కొరకు మాస్టర్ ప్లాన్ తయారు చెయ్యాలని ...దానికి సంబంధించిన విధి విధానాలతో నివేదిక ఇవ్వమని ఆదేశించారు.భక్తులకు సదుపాయాలు కల్పించు విషయంలో ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా అన్ని పనులు త్వరితగతిన పూర్తి చేయించుటకు తెలియజేశారు . ప్రభుత్వం నుండి అనుమతులు అవసరం ఉన్న యెడల ఎప్పటికప్పుడు ప్రతిపాదనలు పంపి అట్టి ప్రతిపాదనలతో అనుమతులు మంజూరు చేయించబడునని తెలిపారు .

# అలనాటి మిత్రుల అపూర్వ కలయి

*ఆలేరు, నవంబర్ 24,ప్రభాతవా*

ఆలేరు బడిలో కలిసి చదువుకున్న చిన్ననాటి మిత్రులు సుదీర్ఘకాలం తర్వాత కలుసుకుని మధుర జ్ఞాపకాలను కొత్తగా చేరదీసుకున్నారు. ఈ సందర్భంలో అందరూ కలిసి ఒక సంఘంగా ఏర్పడి, తమలో ఒకరైన జనగాం చెందిన సిద్ధులు గౌడ్‌ను అధ్యక్షునిగా, మంగళపల్లి వెంకటేశ్వర్లను ఉపాధ్యక్షులుగా ఎన్నుకుని సన్మానించారు చిన్నప్పటి రోజుల్ని తలచుకుని, కలిసి చదువుకున్న సందర్భాలను గుర్తుచేసుకుంటూ ఈ సమావేశం సందడిగా కొనసాగింది. వారందరూ భవిష్యత్తులో సేవా కార్యక్రమాలు చేయాలని నిర్ణయించుకుని, బంధాన్ని మరింత బలపర్చుకోవాలని



సంకల్పించారు. ఈ కార్యక్రమంలో పెండెం శ్రీనివాస్, గణేష్, కిషన్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరి గుట్ట వార్త

# ముదిరాజ్ ల అభివృద్ధికి ప్రభుత్వం కృషి



*తుర్కపల్లి, నవంబర్ 24 ప్రభాతవా*

మ్ముదిరాజ్ ల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ముదిరాజ్ ల సంఘం గ్రామ అధ్యక్షుడు లింగాల సత్యం అన్నారు .సోమవారం తుర్కపల్లి మండలం కొండాపురం గ్రామంలో ప్రభుత్వం పంపిణీ చేసిన 42 వేల చేపల పిల్లలను చెరువులో వదిలారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ ల అభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రధాన కార్యదర్శి దాసరి పెంటయ్య, నాయకులు శివరాత్రి జహంగీర్, ముత్యాల స్వామి, కొండ శ్రీకాంత్ ,గుర్రాల కనకయ్య ,గుర్రాల స్వామి, బండారి పాండు, పాల్గొన్నారు

# సొంత నిధులతో గొలుసుల యాకూబ్ రోడ్డు మరమ్మత్తు పనులు

*రాజాపేట, నవంబర్ 24, ప్రభాతవార్త :*



రాజపేట మండలం సోమారం గ్రామానికి చెందిన గొలుసుల యాకూబు సొంత నిధులతో ఇతర జిల్లాలకు వెళ్లే మట్టి రోడ్డు మార్గాన్ని సోమారం మరమ్మత్తు చేయించారు. రాజపేట మండలం సోమారం గ్రామం నుండి జనగామ జిల్లా నారాయణపురం గ్రామానికి వెళ్లే మట్టి రోడ్డు గతంలో కురిసిన వర్షాలకు అధ్వాన్న మై, గుంతలు ఏర్పడడంతో బచ్చన్నపేట,జనగామ చేర్యాల వెళ్లే ప్రయాణికులకు తీవ్ర ఇబ్బంది కలుగుతున్నారు. గ్రామానికి చెందిన.గొలుసుల యాకూబ్ తమ సొంత నిధులతో ఇరు గ్రామాల రోడ్డు మరమ్మతులు సోమవారం చేపట్టారు.వాహనదారులు ఇబ్బందులను గ్రహించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు యాకూబ్ తెలిపారు. యాకూబ్ తీసుకున్న ఈ నిర్ణయానికి ఇరు గ్రామాల ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

*రాజాపేట, నవంబర్ 24, ప్రభాతవా*

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాజాపేట మండలం నమిల గ్రామానికి ఇంద్రపాల శంకరయ్య (48) అనారోగ్య సమస్యలతో 23న ఇంటి వెనుక భాగంలో తెలియని పురుగుమందును తాగి వాంతులు చేసుకుంటుండగా, ఆయన తల్లి బాలమ్మ గుర్తించి వెంటనే భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. డ్యూటీ డాక్టర్ సలహా మేరకు మెరుగైన చికిత్స కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్టు డ్యూటీ డాక్టర్ ప్రకటించారు. మృతుడి బార్య ఇంద్రపాల పుష్ప పిర్యాదు మేరకు రాజాపేట పోలీస్ లు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

# ప్రజావాణి పిర్యాదులపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిష్కరించాలి

అదనపు కలెక్టర్, కే సీతారామారావు.

సూర్యాపేట,నవంబర్ 24(ప్రభాతవార్త :



సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశం మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో ఆయన పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.జిల్లా, డివిజన్, మండల కార్యాలయాల్లో చాలా రోజులుగా ప్రజావాణి పిర్యాదులు పెండింగ్ లో ఉన్నాయని వాటిని పరిష్కరించుటకు సమయం కేటాయించాలని లేకపోతే చర్యలు తీసుకుంటామని ఆదేశించారు వారం రోజుల్లో రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి ప్రజావాణి పిర్యాదు స్టేటస్ పై సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు.కార్మికుల భీమా పెంపు పోస్టర్ ఆవిష్కరణ.. బవన, ఇతర నిర్మాణ రంగాలకు చెందిన( అవ్యవస్థీకృత రంగం )కార్మికులు సంక్షేమం కొరకు ప్రమాదవశాత్తు ఏమైనా జరిగితే ప్రభుత్వం లేబర్ ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశం పెట్టిందని అట్టి పథకాన్ని జిల్లాలోని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ కోరారు. భవన నిర్మాణ కార్మికులు చాలా ఎత్తు లో పనిచేస్తారని ప్రమాదవశాత్తు అనుకోని సంఘటన జరిగి మరణిస్తే 10 లక్షలు, శాశ్వత అంగ వైకల్యం 6 లక్షలు, పాక్షి క అంగ వైకల్యం 4 లక్షలు, సహజ మరణానికి 2 లక్షల రూపాయలు ప్రభుత్వం కార్మిక భీమా పథకం ద్వారా ఆర్థిక సహాయం చేస్తున్నదున అవ్యవస్థీకృత రంగానికి చెందిన కార్మికులు అందరు లేబర్ ఇన్సూరెన్స్ లో రిజిస్ట్రీ చేసుకొనేలా అధికారులు అవగాహన కల్పించాలని ఇప్పటికే జిల్లాలో 1,35,885 మంది కార్మిక భీమా లో రిజిస్ట్రీ అయి ఉన్నారని తెలిపారు.తదుపరి కార్మిక భీమా పెంపు పోస్టర్ ను అదనపు కలెక్టర్ ఆవిష్కరించారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో భూ సమస్యలకి సంబంధించి 25 దరఖాస్తులు,ఎంపిడిఓ లకు 11, డి డబ్ల్యూ ఓ కు 4,ఆర్డీఓ లకు 3 మిగిలిన 23 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని,మొత్తం 66 దరఖాస్తు లు, వచ్చాయని వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని అదనపు కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు,ప్రజావాణి కార్యక్రమానికి ఆర్డీఓ వేణు మాదవ్, డి ఆర్ డి ఓ వివి అప్పారావు,హౌజింగ్ పిడి సిధార్థ, అసిస్టెంట్ లేబర్ కమిషనర్ అరుణ,డి ఏ ఓ శ్రీధర్ రెడ్డి,డి డబ్ల్యూ ఓ నరసింహారావు,వెల్ఫేర్ అధికారులు శంకర్,దయానంద రాణి,నరసింహారావు, శ్రీనివాస్ నాయక్,డి ఈ ఓ అశోక్,డి ఐ ఈ ఓ బాను నాయక్,డి ఎం హెచ్ ఓ వెంకట రమణ,అధికారులు, సిబ్బంది, తదితరులు హాజరైనారు.

## 29న సూర్యాపేట లో జరిగే దీక్షదివాస్కార్యక్రమం జయప్రదం చేయ్యాలి

తుంగతుర్తి. నవంబర్ 24. (ప్రభాత వాలంగాణ



రాష్ట్ర ఉద్యమ సారధి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి. జాతిపిత అయిన కల్వకుంట్ల చెంద్రశేఖర్ రావు 2009నవంబర్ 29న తెలంగాణ వచ్చుడోకెసిఆర్ సచ్చుడో అంటు ప్రాణ త్యాగానికి తెగించి.దీక్షచేపట్టిరాష్ట్రాన్ని సాధించిన రోజు.నవంబర్ 29న సూర్యాపేటలో నిర్వహించే దీక్ష దివస్.కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బి.ఆర్.ఎస్ మండల పార్టీఅధ్యక్షు దు తాటికొండ సీతయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని బిఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ తుంగతుర్తి మండలంలోని ప్రతిగ్రామం నుండి బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు 15మందికి తగ్గకుండా తమ,తమ వాహనాలపై స్వచ్ఛందంగా తరలి రావాలని అన్నారు.కాంగ్రెస్ ను ఓడించి, బి ఆర్ ఎస్ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలనీ అన్నారు. బిసి వర్గాలకు 42 రిజర్వేషన్ ఇస్తామని చెప్పి మోసం చేసి పాత రిజర్వేషన్ ప్రకారం ఎన్నికలు పెడుతున్న కాంగ్రెస్ పార్టీకి తగిన గుణ పాఠం చెప్పాలని అన్నారు.ఆరు గ్యారంటీలు అమలు చేయని కాంగ్రెస్ అభ్యర్థులకు ఓట్లువెయ్యవద్దని అన్నారు. బి ఆర్ ఎస్ అభ్యర్థులనే గెలిపించాలని ప్రజలను కోరారు.. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ జిల్లానాయకులు గుండగాని రాములుగౌడ్, దొంగరి శ్రీనివాస్, తునికి సాయిలు ,మాజీ సర్పంచ్ కొండగడుపుల నాగయ్య, పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్, యూత్ నాయకులు గోపగాని వెంకన్న, అంజయ్య. పాల్గొన్నారు.

## బీజేపీ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయాలి

సూరాపేట టౌన్, నవంబర్ 24, (ప్రభాతవార్త



:అనేక హామీలతో కేంద్రంలో మూడోసారి ముచ్చటగా అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం, ప్రదాని మోదీ ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ కార్మికుల హక్కులను కాలరాస్తున్నాదని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ అన్నారు. ఈ నెల 26న ఖమ్మంలో జరిగే సీపీఐ 100సంవత్సరాల ఆవిర్భావ వేడుక బహిరంగసభను విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం పట్టణంలో నిర్వహించిన ప్రచారజాతలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు యువతకు 2కోట్ల ఉద్యోగాలు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. 77 సంవత్సరాల పెట్టుబడిదారి ఆర్థిక విధానాల వల్ల 83శాతం 5వ తరగతి మాత్రమే చదువుకున్నారని వారికి స్థానిక పరిశ్రమల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. దేశంలో నిరుద్యోగ సమస్య పరిష్కారం కావాలంటే గ్రామాల్లో నూతన పరిశ్రమలు స్థాపించాలని ఆ పరిశ్రమల్లో అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగించి గ్రామీణ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. సోలార్ విద్యుత్ ద్వారా గౌడౌన్స్ ఏర్పాటు చేసి మిర్చి, పత్తి పంటలను ఎక్కువ రోజులు కాపాడుకునే అవకాశం కల్పించాలన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 29చట్టాలను తుంగలో తొక్కి నాలుగు లేబర్ కోడ్లుగా కుదించి అమలు చేయడాన్ని కార్మికులంతా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని అన్నారు. ఇటీవల బిహార్ ఎన్నికల్లో వలసలు పోయిన వారిని బీహార్ ప్రజలు కాదనే ఓటరు జాబితా నుంచి తొలగించి వారికి నచ్చిన వారికి ఓట్లు ఇచ్చి గెలిపించిందన్నారు. . ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలి ఉల్లా ఖాద్రి, రైతు సంఘం రాష్ట్ర కోశాధికారి డిజి నరేంద్ర ప్రసాద్, జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ధూళిపాల ధనంజయ నాయుడు, కొప్పో సూర్యనారాయణ, ఉస్తేల సృజన, జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, బొమ్మగాని శ్రీనివాస్, దంతాల రాంబాబు, చామల అశోక్ కుమార్, ఖమ్మంపాటి రాము, చిలక రాజు శ్రీను, మహిళా నాయకురాలు అనంతుల మల్లేశ్వరి, దేవర మల్లేశ్వరి, ఉప్పునూతల కోటమ్మ, దంతాల పద్మ రేఖ, దేశ గాని హేమలత, దీకొండ శ్రీనివాస్, రేగటి లింగయ్య, పెంద్ర కృష్ణ, ఏడెల్లి శ్రీకాంత్, బూర సైదులు, కప్పల రాము వాడపల్లి వెంకన్నలు తదితరులు పాల్గొన్నారు.

## రాఘవాపురంలో చీరల పంపిణీ

బీబీనగర్, నవంబర్ 24 (ప్రభాతవార్త:

మండలంలోని రాఘవాపురం గ్రామంలో సోమవారం ఇందిరా మహిళా శక్తి చీరలను కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోళ్ళ శ్యామ్ గౌడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పొట్టోళ్ల శ్యామ్ గౌడ్ మాట్లాడుతూ మహిళలు సంతోషంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిర మహిళా శక్తి సంఘాలను బలోపేతం కోసం ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ మొదటి రోజు నుంచి కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే లక్ష్యంతోనే పని చేస్తున్నారని అన్నారు.మహిళలు మంచి నాణ్యమైనా చీరలు కట్టాలి అని మహిళలకు ఇందిరా గాంధీ పేరు మీద చీరలు పంపిణి చేసాము అని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు బందారి ఆగమయ్య గౌడ్ ,రత్నని స్వప్న కృష్ణ , అంబటి చంద్రయ్య, బందారి వెంకటస్వామి, తొర్పూనూరి రవి, అంబటి నగేష్, రత్నని జంగయ్య, సిద్దగోని యాదగిరి మరియు ఇందిరమ్మ చీర లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.






## పాఠశాలలకు తనిఖీ బృందాలు

తుంగతుర్తి. నవంబర్ 24.(ప్రభాతవార్త



బడులపాఠశాలలపై పర్యవేక్షణ పగడ్బందీ గా ఉండాలనే సంకల్పంతో ప్యానెల్ బృందాలను నియమించింది. అందులో భాగంగా మండల పరిధిలోని వెలుగు పెల్లి ప్రాథమిక పాఠశాలను సోమవారం జిల్లా ఉపాధ్యాయ పర్యవేక్షణ బృందం తనిఖీ చేశారు. వారు ఉదయం పాఠశాల ప్రార్థన సమయానికి హాజరయ్యారు. అనంతరం పాఠశాలకు సంబంధించిన అన్ని రికార్డులను పరిశీలించారు.అన్ని తరగతుల మూల్యాంకన పరీక్ష పేపర్లను , విద్యార్థు లు తెలుగు, ఇంగ్లీష్, గణితం నోటు పుస్తకాలను వర్క్ బుక్స్ ను పరిశీలించి విద్యార్థులకు తెలుగు ,ఇంగ్లీష్ కు సంబంధించిన పదాలు డిక్టేషన్ పెట్టారు. గణితముకు సంబంధించిన కొన్ని ప్రాబ్లమ్స్ విద్యార్థులచే చేయించారు. ఇయర్ ప్లాన్ , డైరీ, అలైన్మెంట్ మరియు లెసన్ ప్లాన్ ను పరిశీలించారు.తరగతి గదిలో విద్యార్థుల బోధన అభ్యసన ప్రక్రియలను పరిశీలించారు.చివరగా మధ్యాహ్న భోజన వంటగది తో పాటు ఈరోజు మధ్యాహ్నం భోజనం మెనును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాయ పర్యవేక్షణ బృందం సభ్యులు నోడల్ అధికారి కే రమేష్, అశోక్ రెడ్డి, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## గండూరి ప్రీతమ్ జోన ఫౌండేషన్ సేవలు అభినందనీయం

సూర్యాపేట టౌన్, నవంబర్ 24, (ప్రభాతవార్త:



గండూరి ప్రీతమ్ జోన ఫౌండేషన్ ద్వారా సూర్యాపేట పట్టణంలోని జూనియర్ కాలేజ్ నందు ఇంటర్మీడియట్ విద్యను అభ్యసిస్తున్న వందమంది నిరుపేద విద్యార్థులకు ఏకరూప దుస్తులను, ఎగ్జామ్ ప్యాడ్ లను ఫౌండేషన్ వ్యవస్థాపకులు గండూరి ప్రకాష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ మంత్రి , సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జూనియర్ కాలేజ్ లోని పేద విద్యార్థులకు యూనిఫామ్ లను, ఎగ్జామ్ ప్యాడ్ లను బిఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గండూరి ప్రకాష్ అందజేయడం పట్ల అభినందనలు తెలియజేశారు. ప్రభుత్వ కాలేజీలో విద్యార్థులే మానసికంగా ధైర్యంగా ఉంటారని ప్రైవేటు కాలేజీలో ర్యాంకులు తప్ప వారికి సామాజిక చైతన్యం ఉండదని ఆయన అన్నారు. ప్రభుత్వ కాలేజీ ప్రిన్సిపాల్ యాదయ్య మాట్లాడుతూ తాము కోరిన వెంటనే తమ కాలేజ్ లో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు గండూరి ప్రీతమ్ జోన ఫౌండేషన్ ద్వారా గండూరి ప్రకాష్ తన స్వంత ఖర్చుతో యూనిఫామ్ క్లాత్ కొని, కుట్టించి ఇవ్వడం పట్ల ధన్యవాదములు తెలిపారు. సూర్యాపేట లో ఇంటర్ స్పాట్ వ్యాల్యుయేషన్ సెంటర్ ఏర్పాటు చేయాలని కాని ప్రహరీ గోడ లేకపోవడం వలన సెంటర్ రావడంలేదని ఆయన అన్నారు. ఈ సందర్భంగా జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ జూనియర్ కాలేజీ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, మాజీ కౌన్సిలర్ తాహేర్ పాషా, బత్తుల జానీ, వల్దాస్ జానీ, చక్రహరి నాగరాజు, మోత్కూరి సందీప్, రాచకొండ కృష్ణ, రామ్మూర్తి గౌడ్, కళాశాల డి ఐ ఈ ఓ బాను నాయక్, అధ్యాపకులు వాసు, ప్రసాద్, బషీరున్నిషా, సైదులు, గురువయ్య,నవీన్, చీకూరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనుల ప్రారంభం.

*తిపురారం, నవంబర్ 24. ప్రభాత వార్త:.*

మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామంలో ఎస్సీ ఉపప్రణాళిక నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను జిల్లా ఐఎన్టియుసి అధ్యక్షులు అంబటి సోమయ్య సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు స్థానిక శాసనసభ్యులు కుం దూరు జయ వీర్ రెడ్డి ప్రత్యేక కృషితో మంజూరు చేయించిన పది లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు తో పంచాయతీ పరిధిలోని గాంధీ నగర్ లో రహదారులు మెరుగుపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అంబటి రాము, మాజీ కోఆప్షన్ సభ్యులు మునీర్, సిహెచ్



గణేష్, సంతోష్, ఖలీల్, గుండెబోయిన రామయ్య, సైదులు, నాగయ్య తదితరులున్నారు.

## చౌటుప్పల్ వార్త



## నాణ్య మైన ధాన్యాన్ని తరలించి మద్దతు ధర పొందండి.

*త్రిపురారం, నవంబర్ 24. ప్రభాతవార్త:.*

రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను విక్రయించేందుకు మధ్య దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యాన్ని తరలించి మద్దతు ధర పొందాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ధనావత్ భాస్కర్ నాయక్ అన్నారు. మండలంలోని మాటూరు గ్రామంలో సోమవారం ఇందిరా క్రాంతి పథం ( ఐకెపి ) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏఎంసీ మాజీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు సన్నరకం దాన్యాన్ని విక్రయించేందుకు ప్రభుత్వం



ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో మద్దతు ధరతో పాటు బోనస్ లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మడు పు వెంకటేశ్వర్లు, సైదా నాయక్, వెంకట్రాం నాయక్, గ్రామ సంఘం బాధ్యులు తదితరులున్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలి

*.. నార్కెట్పల్లి ప్రభాతవార్త నవంబర్ 23*

బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని మాజీ చెరువుగట్టు సర్పంచ్ బాలకృష్ణ ప్రజలను కోరారు. తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 బీసీ రిజర్వేషన్లు ఇస్తాం అని పెద్ద పెద్ద హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, మాట తప్పి బీసీలను తీవ్రంగా మోసం చేసింది. బీసీ సముదాయాన్ని విస్మరించిన ఈ కోతల ప్రభుత్వానికి స్వస్తిపలకాల్సిన సమయం వచ్చిందని ఆయన అన్నారు. రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్క బీసీ ఓటరు ప్రతి బీసీ అభ్యర్థి పట్టుదలతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. బీసీ హక్కులను కాపాడేది బీసీ వర్గం, బలం మాత్రమే అని, ఎక్కడైతే బీసీ అభ్యర్థి నిలబెడతారో అక్కడ బీసీ శక్తిని చూపాలని అన్నారు. ఇక మోసాలకు ముగింపు పలికి హక్కుల కోసం స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని అన్నారు. బీసీలను ఎగతాళి చేసే ప్రభుత్వాలకు తుది హెచ్చరిక రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని కోరారు.



## ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ.

*.తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.*

.తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లి గ్రామంలో ఇందిరా మహిళా శక్తి చీరలను మహిళలకు స్థానిక కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ మహాలక్ష్మి ్మ పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం, మహిళా సంఘాలకు ఆర్థిక బలం కల్పించే కార్యక్రమాలు కొనసాగుతున్నాయని అన్నారు. ప్రతి ఇంటికి ఇందిరమ్మ సన్న బియ్యం, చేనేతతో నేసిన నాణ్యమైన చీరల పంపిణీ కూడా ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కార్మికులు తమ కష్టం, నైపుణ్యంతో తయారు చేసిన ఇందిరా మహిళా శక్తి చీరలు రాష్ట్రంలోని మహిళల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పొన్నాల పరశురామ్, తంగళ్లపల్లి మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గుగ్గిళ్ళ శ్రీకాంత్ గౌడ్, సిరిసిల్ల అసెంబ్లీ సోషల్ మీడియా అధ్యక్షులు గుగ్గిళ్ళ అభినయ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోదది మల్లేష్ బాబు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సిలివేరి ఎల్లయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యురాలు తాడగొండ శ్యామల, చెంచు రేణుక, గుగ్గిళ్ళ సత్యనారాయణ గౌడ్, కొక్కిరాల సూర్యారావు, కొయ్యడ ప్రశాంత్, ఏనుగుల దేవయ్య, మహిళలు తదితరులు పాల్గొన్నారు..

## వల్లంపట్లలోఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణి

*ఇల్లంతకుంట, ప్రభాతవార్త*

మండలములోని వల్లంపట్ల గ్రామములో ఇందిరా మహిళా శక్తి పేరున మహిళా సంఘాల సభ్యులకు సోమవారం చీరలు పంపిణి చేశారు. అన్ని మహిళా సంఘాల్లో ఉన్న 810 మంది సభ్యులకు గాను745 చీరలు అందుబాటులో ఉన్నాయని ఐకెపి సిబ్బంది తెలిపారు. సంఘ సభ్యులు కాకుండా దాదాపు 300 మంది వృద్ధులు సంఘంలో లేని ఉన్నారన్నారు. కేటాయించిన చీరలను పంపిణి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోసి ఏ లు మంద అనిత, బంగారి అంజలి, మహిళా సంఘాల సభ్యులు దొడ్ల లావణ్య, అనిత, స్వప్న, రాజవ్వ, కొమురవ్వ, నాయిని లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## మహిళల సాధికారితే ప్రభుత్వ లక్ష్యం



*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

మహిళల సాధికరితే లక్ష ్యంగా ప్రభుత్వము పనిచేస్తున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ హమీద్ అన్నారు. సోమవారము గంభీరావుపేట మండల కేంద్రంలో మహిళా సంఘ సభ్యులకు ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేశారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానం మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రివర్గము హామీలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. దేశానికి ప్రధానమంత్రి అయిన ఇందిరాగాంధీ దేశానికి ఎన్నో సేవలు అందించారని వారి పేరిట రాష్ట్ర ప్రభుత్వము మహిళలకు ఉచితంగా చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు వివరించారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. మహిళా సంఘం ఆధ్వర్యంలో పలువురు మహిళలకు చీరలను అందజేశారు. చీరలు అందించడంపై పలువురు మహిళలు రాష్ట్ర ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సర్పంచ్ అక్కపల్లి బాలయ్య, సోషల్ మీడియా నాయకులు శనిగరపు శంకర్, యూత్ కాంగ్రెస్ నాయకులు దేశెట్టి రాజశేఖర్, బంగ్ల రాజు గౌడ్, ఎగదండి మహేష్, ప్రవీణ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు నాంపల్లి లతోపాటు పలువురు నాయకులు స్వశక్తి సంఘం మహిళలు పాల్గొన్నారు.

## వెంకట్రావుపల్లిలో వార్డు రిజర్వేషన్ లో లోపాలు!

*ఇల్లంతకుంట, ప్రభాతవార్త*



మండలములోని వెంకట్రావుపల్లి కు అధికారులు ప్రకటించిన రిజర్వేషన్ లలో లోపాలు జరిగాయని గ్రామస్తులు సోమవారం ఆరోపించారు. సోమవారం అధికారులు విడుదల చేసిన రిజర్వేషన్ లలో సర్పంచ్ తో పాటు ఎనిమిది వార్డులకు ప్రకటన జారీ చేశారు. ఎనిమిది వార్డులలో కనీసం ఏ ఒక్క వార్డును కూడా బీసీలకు కేటాయించలేదని ప్రకటనను మాధ్యమాల ద్వారా చూసిన గ్రామ బీసీలు ఒక్క సారి అవాక్కయ్యారు. వారుమాట్లాడుతూ కావాలనే అధికారులు కుట్ర పూరితంగా రిజర్వేషన్ కేటాయించలేదని అనుమానం వ్యక్తం చేశారు. మండల అధికారులను, జిల్లా స్థాయి అధికారులను అడిగితే పొంతన లేని సమాధానం చెపుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా బీసీ జనాభా ప్రకారం వార్డు రిజర్వేషన్ కేటాయించాలని లేని పక్షములో ధర్నా చెప్పడతామని అధికారులకు సూచించారు. ఇది ఇలా ఉండగా ఇల్లంతకుంట గ్రామంలో మొత్తం12 వార్డులుండగా పది వార్డులకు మాత్రమే రిజర్వేషన్ లు కేటాయించిన గెజిట్ మాధ్యమాల ద్వారా చక్కర్లు కొట్టడముతో లోపాన్ని గుర్తించిన అధికారులు కొద్ది సేపటికే మళ్ళీ రెండు వార్డుల రిజర్వేషన్ లు ప్రకటించడముతోగ్రామ ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఏది ఏమైనా అధికారులు రిజర్వేషన్ లలో లోపాలు సరిదిద్దుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## జిల్లా అధ్యక్షుని కలిసిన గంగపుత్ర సంఘం నాయకులు

*సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :*

సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ ని సోమవారం గంగపుత్ర సంఘం సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం అధ్యక్షులు వంగల కనకయ్య, ఆర్గనైజర్ గడప ప్రవీణ్, కోశాధికారి కూర శ్రీధర్, ప్రచారకార్యదర్శి మానుకోల నర్స య్య, సొసైటీ అధ్యక్షులు వంగల రాజనర్స్ ఉపాధ్యక్షులు కూర కిషన్, సెక్రటరీ గడప రమేష్, మాజీ అధ్యక్షులు మూడరీ చిన్న, శ్రీనివాస్, నర్స ంగ్, గడప సత్యనారాయణ గంగపుత్ర సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## దీక్ష దివాస్ విజయవంతం చేయాలి

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

ఈనెల 29న జరిగే దీక్ష దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కేడీసీసీబీ చైర్మన్ కొండూరు రవీందర్రావు పిలుపునిచ్చారు. సోమవారము గంభీరావుపేట మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పంచాయతీ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొన్నారు. పంచాయతీ ఎన్నికలకు ప్రభుత్వం ప్రకటించిన రిజర్వేషన్లకు అనుగుణంగా గ్రామాలవారీగా ఏవిధంగా ముందుకు వెళ్లాలో మండల స్థాయి నాయకులు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. దీక్ష దివాస్ ను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో మండల, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు పాప గారి వెంకట స్వామి గౌడ్, పెద్దవేని వెంకటి, కొత్తపల్లి సింగల్ విండో అధ్యక్షులు భూపతి సురేందర్ లతోపాటు మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## రాఘవపురం సర్పంచిగా చిరంజీవి.

తిరుమలగిరి నవంబర్ 24 ప్రభాతవార్త

తిరుమలగిరి మండలంలోని రాఘవపురం గ్రామపంచాయతీ సర్పంచిగా చిరంజీవి సర్పంచ్ గా పోటీలో ఉంటే అతనిని ఆ గ్రామ ప్రజలు అన్ని విధాలుగా ఆదరిస్తారని గతంలో అతను సీఎం సహాయనిధి చెక్కులతోని గ్రామ ప్రజలకు చాలామందికి బాసటగా నిలిచారు అదే కాకుండా కరోనా సమయంలో ప్రతి ఇంటికి నేనున్నా అంటూ అతనికి తోచినంత విధంగా సహాయం చేసుకుంటూ ముందుకు సాగాడు అవకాశ వచ్చినప్పుడు నన్ను ఆదరిస్తే మీకు దగ్గరగా ఉండి మరింత సాయం చేస్తానని చిరంజీవి అంటున్నాడు ఇలాంటి వ్యక్తి సర్పంచ్ అయితే గ్రామం అభివృద్ధితో పాటు పేదల జీవితాలలో వెలుగులు నిండుతాయని గ్రామంలో చర్చించుకుంటున్నారు ఇలాంటి వ్యక్తికి అవకాశం ఇవ్వాలని కొంతమంది యువకులు గ్రామ పెద్దలు అతని బలపరుస్తూ మేమున్నామంటూ బాసటగా నిలుస్తున్నారు. చిన్ననాటి నుండి రాజకీయాలలో ఉంటూ అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్న కట్టుబడి ఉంటూ అవి స్థానం మేరకు పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ పార్టీ క్యాడర్ తోపాటు ప్రజలతో మమేకమై ప్రజలకు ఏ కష్టం వచ్చిన నేనున్నానంటూ తన వంతుగా పాలుపంచుకుని ముందుకు వెళుతున్న నాయకుడు చిరంజీవి ఇలాంటి వ్యక్తిని ఒకసారి సర్పంచిగా



గెలిపించుకొని మన గ్రామ అభివృద్ధికి చేసుకుంటే అన్ని విధాలుగా బాగుంటుందని గ్రామంలో చర్చగా మారింది ఇలాంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చిరంజీవి అన్ని విధాలుగా రాజకీయ కోణంలో ముందుకు వెళ్తున్నాడు. ఇతని సొంత ఖర్చులతో దుర్గమ్మ గుడి నుండి తండా వరకు వీధిలైట్లు వేయించిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి అదే కాకుండా ట్రాన్స్ ఫారమ్స్ లు కాలిన నేనున్నానంటూ సాయం చేసే మనసున్న మహోన్నత వ్యక్తి కరోనా టైం లో ప్రతి ఇంటికి రెండు నుంచి నాలుగు సార్ల కూరగాయలు నిత్యవసర సరుకులు బియ్యం పంపిణీ చేసిన సంఘటనలు కూడా ఉన్నాయి. ఆ గ్రామంలో ఎవరు చనిపోయిన బాసటగా నిలిచి ఐదువేల రూపాయలు నగదు తో పాటు 50 కేజీల బియ్యాన్ని కూడా ఇచ్చి ఏ పేదవానికి కష్టం వచ్చినా బాసటగా నేనున్నానంటూ సాయం చేసే మనసున్న వ్యక్తి చిరంజీవి.

## గడ్డం యాకయ్య కుటుంబానికి ఆర్థిక సాయం

తిరుమలగిరి నవంబర్ 24 ప్రభాతవా



తిరుమలగిరి మండలంలోని వెలిశాల గ్రామం లో గడ్డం యాకయ్య గత వారం రోజుల క్రితం అనారోగ్యకారణాల వలన మరణించారు ఆ విషయం తెలుసుకొని ఆ కుటుంబన్ని కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు సూచన మేరకు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కుమ్మం సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో వారి కుటుంబానికి 5000 వెల రూపాయలు50 కేజీల బియ్యంఆర్థిక సహాయం కుంభం మంజుల సతీష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. ఈకార్యక్రమం, పల్లె కృష్ణ దుపటి రాములు, గడ్డం వెంకన్న , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిలుకల శ్రీశైలం , ఆకుల భద్రయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షులు అలకుంట్ల లింగయ్య ఆకుల విరాసోములు గౌడిచర్ల వెంకన్న (చంద్రబాబు) వెలకొండా సోమయ్య బొమ్మెర యాకన్నా గౌడిచర్ల కాంతయ్య గౌడ్ ఆకుల రమేష్ గౌడ్ ఏళ్లముల అశోక్ యాదవ్ , మాజీ వార్డు మెంబర్ పాలకుర్తి శ్రీహరి కాంగ్రెస్ నాయకులు చిత్తలూరి అనిల్ గౌడ్ పాలకుర్తి మధు గౌడ్ గడ్డం మల్లయ్య చిత్తలూరి సోమయ్య గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి చీరలు మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక

తుంగతుర్తి . నవంబర్ 24. ప్రభాతవా

సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ నేత కార్మికులు తయా రుచేసిన ఇందిరా మహిళా శక్తి చీరలు రాష్ట్రం లోని మహిళల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తున్నాయని తహసిల్దార్ దయానందం తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని మండల మహిళ సమాఖ్య కార్యాలయంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మండల కేంద్రం చేసిన వివో 1, వివో 2, వివో 3 గ్రామ సంఘంలోని మహిళల సభ్యులకు ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ చేశారు.కార్యక్రమాన్ని నిర్వహించా రు.ఈ సందర్భంగా తాహసిల్దార్ మాట్లాడుతూ... రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి పథకాన్ని మహిళల పేరుతో అమలు చేస్తుండడం శుభ సూచకమన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతు లు కల్పన, మరమ్మతుల పనులు అమ్మ ఆదర్శ పాఠశాల కింద మహిళా సంఘాలకు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండోరోజు నుంచే



మహి ళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు మహిళల పేరిట ఇస్తున్నామని వివరించారు. ప్రతి ప్రభుత్వ పథకం అమలులో మహిళల కు అధిక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. వారి ఆర్థిక ప్రగతి తో రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలనే ఉద్దేశ్యంతో పథకాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూపకల్పన చేస్తున్నారన్నారు. అర్హులైన ప్రతి మహిళకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం అశోక్ కుమార్, సీ సీ లు, వివో ఏలు, వివో బీ లు, మహిళా సంఘాల అధ్యక్షులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తొండ ముత్యాలమ్మ చెరువులో చాప పిల్లల పంపిణీ

తిరుమలగిరి నవంబర్ 24 ప్రభాతవార్త



తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామపంచాయతీ పరిధిలో ముత్యాలమ్మ చెరువులో సోమ వారం నాడు చేప పిల్లల పంపిణీ కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ లాజర్ , వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి యాకూబ్ రెడ్డి మత్స్య శాఖ అధికారులు గ్రామ మత్స్య కారులు సొసైటీ అధ్యక్షులు రామాంజనేయులు మరియు సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## యాక్సిడెంట్ ప్రాంతాలను గుర్తించిన ఎస్పీ.

తిరుమలగిరి నవంబర్ 24 ప్రభాతవార్త

తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని జనగామ సూర్యాపేట రోడ్డులో వరస ప్రమాదాలకు గురవుతున్న నేపథ్యంలో సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహా సోమవారం నాడు పరిశీలించారు. తిరుమలగిరి మున్సిపాలిటీలో గ్రామ పెద్దలు రాజకీయ నాయకులతో కమిటీ ఏసి నేషనల్ హైవే వారితో మాట్లాడి యూటర్లను మూసివేస్తామని ఆయన చెప్పారు పతి 500 మీటర్లకు ఒక యూటర్న్ ఏర్పాటు చేసి యాక్సిడెంట్లు నివారించాలని ఆయన సూచించారు మున్సిపాలిటీ కేంద్రంలో 22 యూటర్న్ ఉన్నట్లు గుర్తించామని నేషనల్ హైవే వారితో మాట్లాడి వీటన్నిటిని తొలగించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చేస్తామన్నారు. తొర్రూర్ టు మోత్కూర్ గతంలో ప్రమాదాలు జరిగే స్థలాలను గుర్తించామని వాటితో పాటు సూర్యాపేట టు జనగాం రోడ్డులో గల ప్రమాదాలు జరిగే చోటులను పరిశీలించి ఆ స్థలాలలో ప్రమాదాలు నివారణకై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలన్నారు రోడ్డుమీద పెట్టుకునే తోపుడు బండ్లు వారు సెట్ బ్యాక్ చేసుకొని వ్యాపారాలు చేసుకోవాలన్నారు వాహనాదారులకు ఇబ్బందులు తలెత్తకుండా



చూసుకోవాలని సూచించారు రోడ్డు ప్రమాదాలపై నియంత్రణకు ఎప్పటికప్పుడు పరిశీలించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో స్టేట్ ఫైనాన్స్ మెంబర్ సంకేపల్లి సుధీర్ రెడ్డి డి.ఎస్.పి ప్రసన్నకుమార్ మాజీ పీఏసీ చైర్మన్ అశోక్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సంకేపల్లి కొండల్రెడ్డి ఏఎస్ఐ రత్నం హెడ్ కానిస్టేబుల్ వెంకన్న పోలీస్ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో కాంగ్రెస్ నాయకుల వినతిపత్రం

జాజిరెడ్డిగూడెం నవంబర్ 24 (ప్రభాత వార్త)



అర్వపల్లి తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం తహసీల్దార్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గత కొన్ని సంవత్సరాలుగా గ్రామాల్లో [illegible] భూమినిసాగుచేసుకుంటున్న పేద రైతులకు తక్షణమే సాగుభూముల పట్టాలు జారీ చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు జేడి వీరస్వామి అధికారులకు వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రూన్సీ, ఇరిగేషన్ ఏఈ హరిస్వరూప్, పీఆర్ ఏఈ కుమారస్వామి, హౌసింగ్ ఏఈ పూజశ్రీ, ఎంపీవో గోపి, ఏపీఓ ఉపేందర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డుని ఏర్పాటు చేయాలి

సూర్యాపేట టౌన్, నవంబర్ 24, ప్రభాతవార్త:

అమరవీరుల స్మృతి వనాన్ని 100 ఎకరాల్లో ఏర్పాటుచేసి, తెలంగాణ ఉద్యమ రాష్ట్ర సాధనలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ప్రొఫెసర్ ఏకు తిరుపతి, తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు ప్రఫుల్ రామ్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. సోమవారం జరిగింది .తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పిడమర్తి లింగయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వచ్చే ఏడాది 2026 జనవరి 4న సూర్యాపేటలో తెలంగాణ ఉద్యమకారుల భారీ బహిరంగ సభ జరిగేలా తీర్మానం చేసినట్లు తెలిపారు. తెలంగాణ ఉద్యమకారులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు జారీ చేయాలని ..250 గజాల స్థలంతో పాటు నాలుగు గదుల ఇల్లు మంజూరు చేయాలని కోరారు. ఉద్యమకారులకు నెలకు 30 వేల గౌరవం వేతనం ఇచ్చి తెలంగాణ మలిదశ ఉద్యమంలో అమరులైన ఆదుకొని కుటుంబాలను 10 లక్షల నగదుతో పాటు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యమకారుల అమరుల కుటుంబాలకు ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వ పథకాలలో ఉద్యమకారులకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. అన్ని ప్రభుత్వ పథకాలలో విద్యా, వైద్య రంగాల్లో రెండు శాతం రిజర్వేషన్ కల్పించి జిల్లాలో స్మారక భవనం ఏర్పాటు చేయాలని ఉద్యమకారులకు ప్రమాద భీమ 20 లక్షలు కల్పించాలని తెలంగాణ ఉద్యమ సాధనలో గొంతెత్తి పాడిన కళాకారులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో టి యు జెఏసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లెపు చంద్రన్నప్రసాద్, జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు మోహన్ బైరాగి, టి యు ఎస్ ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి లక్మపాక కృష్ణ, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎం, డేవిడ్ కుమార్, డిటి ఎఫ్ జిల్లా నాయకులు ఉమర్, టీఆర్పి జిల్లా అధ్యక్షులు మామిడి అంజయ్య, కార్యదర్శి మీర్ అక్బర్, బిసి జేఏసీ జిల్లా అధ్యక్షుడు భద్ర బోయిన సైదులు, తెలంగాణ ఉద్యమకారుల కళాకారుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వేముల యాదగిరి, జై భారత్ రాష్ట్ర అధ్యక్షుడు గుండా వెంకన్న, రైతాంగ సమితి అధ్యక్షుడు నల్లెడ మాధవరెడ్డి, సి.పి.ఐ ఎంఎల్ చంద్ర పుల్లారెడ్డి రాష్ట్ర అధికార ప్రతినిధి బుద్ధ సత్యనారాయణ, ఆరాధ్య ఫౌండేషన్ జిల్లా అధికార ప్రతినిధి పొదుగు శ్రీధర్, టియు జెఏసి నాయకులు లక్ష్మీ కాంతమ్మ, బకారం లావణ్య, పట్టణ అధ్యక్షుడు కట్టా రాజన్న,ఎస్.కె.యూసుఫ్,సయ్యాద్అవుల అంజయ్య, మధ కమలాకర్, ఉమా, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు చీరలు పంపిణీ చేసిన మార్కెట్ చైర్మన్.

తిరుమలగిరి నవంబర్ 24 ప్రభాతవార్త తిరుమలగిరి మండలంలోని తొండ వెలిశాల జలాల్పురం రాఘవపురం కోకియా నాయక్ తండ కోటియా నాయక్ తండ గ్రామాలలో మహిళలకు బొట్టు పెట్టి చీర పెట్టిన మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నదని, మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు 500 రూపాయలకే గ్యాస్ సరఫరా మహిళల పేరిట రేషన్ కార్డులు సన్న బియ్యం పంపిణీ ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనతని కొనియాడారు. మన నియోజకవర్గంలో కూడా శాసనసభ్యులు మందుల సామేలు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడుపుతూ మహిళలకు పెద్ద పీట వేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు యెల్సోజు నరేష్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమిలాల్ మాజీ ప్రజా ప్రతినిధులు నెమరు గుమ్మల శాతవాహనరావు ధరావత్ రామోజీ గ్రామ శాఖ అధ్యక్షులు గజ్జి లింగన్న గుగులోతు సుధాకర్ ఎల్లంల నాగరాజు నాయని కృష్ణ దాచేపల్లి శ్రీను భీమా నాయక్ నాగేందర్ మండల కాంగ్రెస్ పార్టీ ధూపాటి మల్లయ్య దాచేపల్లి వెంకన్న ఎర్ర యాదగిరి శేఖర్ రెడ్డి కొమ్ము సోమయ్య కోపరేటివ్ డైరెక్టర్ గుగులోతు కిష్టు నాయక్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపరిపాలనలో మహిళల పాత్ర ప్రత్యేకం

ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

*బీబీనగర్, నవంబర్ 24 (ప్రభాతవార్త):*





ప్రజా పరిపాలనాలో మహిళల పాత్ర ప్రత్యేకం అని, మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ కోటీశ్వరులు అయ్యే స్థాయికి చేరుకోవాలని, మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వం లక్ష ్యంగా పనిచేస్తోందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఒక ఫంక్షన్ హాల్లో జరిగిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల సాధికారత దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కుటుంబాల ఆర్థిక స్థిరత్వాన్ని పెంచుతున్నాయని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పించడం ద్వారా వారి దైనందిన ఖర్చులు తగ్గి, సామాజిక, ఆర్థిక రంగాల్లో అభివృద్ధి చెందుతారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల కొరకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణీ వంటి పథకాలను అమలు చేస్తోందని, సన్న బియ్యం పంపిణీ కోసం రాష్ట్రవ్యాప్తంగా 13 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నట్టు తెలిపారు. భువనగిరి నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయని, 3,500 ఇండ్లు నిర్మాణ దశలో ఉన్నట్టు పేర్కొన్నారు. కొత్త రేషన్ కార్డుల జారీతో పాటు కుటుంబ సభ్యుల పేర్ల నమోదు జరుగుతుందని, మండల పరిధిలోని 12,320 మహిళా సంఘాలకు మొత్తం 45 కోట్ల రూపాయల రుణాలు అందజేసినట్టు వెల్లడించారు. మండలంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు ప్రభుత్వం చీరలను అందజేస్తోందని, మొత్తం 13,700 చీరల పంపిణీ జరగనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ కమిటీ చైర్మన్ అవేస్ చిస్తీ, భువనగిరి ఆర్డిఓ కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, ఎంపీడీవో వై. శ్రీనివాసరెడ్డి, తాసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, నాయకులు గోలి పింగల్ రెడ్డి, ఫోటోల్ల శ్యామ్ గౌడ్, పంజాల రామాంజనేయులు గౌడ్, గోలి నరేందర్ రెడ్డి, గడ్డం బాల్ రెడ్డి, సురకంటి సత్తిరెడ్డి, గడ్డం బాలకృష్ణ గౌడ్, సంధిగారి బస్వయ్య, పంజాల పెంటయ్య, గూడూరు నిఖిల్ రెడ్డి, బద్దం వాసుదేవ రెడ్డి, ఉప్పలంచి శ్రీకాంత్, ఏపీఎం మీన, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల్లో ముగ్గురు పిల్లలు ఉన్న పోటీ చేయవచ్చు

*బొమ్మలరామారం నవంబర్ 24 ప్రభాతవార్త :*

స్థానిక సంస్థలు ఎన్నికలలో గతంలో ముగ్గురు పిల్లలు ఉంటే పోటీ చేయొద్దు అనే నిబంధన ఉండే ఆ జీవోను రద్దు చేస్తూ ప్రస్తుత ప్రభుత్వం ముగ్గురు పిల్లలు ఉన్న స్థానిక సంస్థల్లో సర్పంచ్ గా ఎంపీటీసీగా జడ్పీటీసీగా పోటీకి అర్హులని స్థానిక ఎంపీడీవో రాజా త్రివిక్రమ్ తెలిపారు ఎలాంటి అపోహలకు గురికావద్దని ముగ్గురు పిల్లలు ఉన్న పోటీ చేయడానికి అర్హులని ఆయన తెలిపారు.

## 46 జీవో రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన

*నార్కెట్పల్లి ప్రభాతవార్త నవంబర్ 23*




బీసీ వ్యతిరేక జీవో 46 తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ తో రాష్ట్రవ్యాప్తంగా జీవో ప్రతులను దగ్ధం చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు బీసీల నిరసనను తెలియజెశారు మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం బీసీ సంఘం నాయకులు. సోమవారం బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ ఆదేశాల మేరకు, బీసీ విద్యార్థి సంఘం జేఏసీ చైర్మన్ నల్ల మధు యాదవ్, మహాత్మా గాంధీ యూనివర్సిటీ విద్యార్థి అధ్యక్షులు సాగర్ల కర్ణాకర్ యాదవ్ ల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లు తగ్గిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 46 తీసుకువచ్చింది, ఈ జీవో బీసీలకు రాజకీయ ఉరితాడు లాంటిది అని అన్నారు. ఈ పచ్చి బీసీ వ్యతిరేక జీవో రావడానికి ప్రధాన కారణం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కుట్ర ఫలితమే అని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు కోటి, గణేష్, నరేష్, సైదులు, అశోక్, నవీన్, ప్రవీణ్, రాము, బీసీ విద్యార్థి సంఘం పట్టణ అధ్యక్షులు తరుణ్ గౌడ్, కాకతీయ పీజీ డిగ్రీ కళాశాల అధ్యక్షులు నాగరాజ్ నేత తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ ఎం .హనుమంతరావు

*యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:*



ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యతనిచ్చి సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జి.వీరా రెడ్డి, స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ ఏ.భాస్కరరావుతో కలిసి జిల్లా కలెక్టర్ వివిధ ప్రాంతాల ప్రజల నుండి 58 అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 41, గ్రామీణాభివృద్ధి శాఖ 4, జిల్లా సంక్షేమ శాఖ 2, మున్సిపాలిటీ 2, ఆర్ అండ్ బి, ఎక్సైజ్, ఇరిగేషన్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, జిల్లా పంచాయతీ, సివిల్ సప్లై, ఆర్టీసీ, ఎంప్లాయిమెంట్ టీం, విద్య శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయన్నా రు. వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో జడ్పీ సీఈవో శోభారాణి, జిల్లా రెవిన్యూ అధికారి జయమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ, హౌసింగ్ పీడీ విజయ సింగ్ ,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మహిళాభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

*మిర్యాలగూడ, నవంబర్ 24. ప్రభాతవార్త:.*

మహిళల సాధికారిక కోసం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలతో మహిళా అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెనింగ్ చైర్మన్ పోలగాని వెంకటేష్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకునూ రి బసవయ్య లు అన్నారు. ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం భాగంగా సోమవారం రాయినిపాలెం గ్రామంలో చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తు ల లక్ష్మారెడ్డి ( బి ఎల్ ఆర్ ) సహకారంలో నియోజకవర్గ అభివృద్ధి జరుగుతుందని వారికి బాసటగా నిలిచేందుకు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రామ్ ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాగి రెడ్డి జగ్గా రెడ్డి, చల్లా రాములు, మోహన్ రెడ్డి, చిలకల మురళి యాదవ్, రమణాకర్, విజయ్ గౌడ్ శ్రీను తదితరులున్నారు. అదేవిధంగా మండలంలోని తుంగపాడు గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణంలో మండల కాంగ్రెస్ కార్యనిర్వాక అధ్యక్షులు కంచుగట్ల లింగయ్య యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షులు బెడుదూరి వెంకటరెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు సూది రెడ్డి శేఖర్ రెడ్డిల ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం నాయకులు గుంటి దిలీప్ కుమార్ దిలీప్ కుమార్, నాయకులు మాధవరెడ్డి, మచ్చ వెంకన్న, బలరాం, అనంతరెడ్డి, కరుణాకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, చెన్నారెడ్డి, శ్రీను తదితరులున్నారు. అదేవిధంగా మిర్యాలగూడ మండలం గోగువారి గూడెం గ్రామంలో మహిళలకు చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓట్ల వెంకటేశ్వర్ రావు దాముల రంగారావు సంకలత లక్ష ్మణరావు జంగా ఎంకన్న యాదవ్ బోర్డు సోమలింగం దైద మురళి మోహన్, పగిడి సురేష్ యాదవ్, అనిల్, శివ, స్వాతి, దైద యశోద, సీసీ దేవి సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.

అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

నల్లగొండ జిల్లా : దేవరకొండ, మునుగోడు, కేతుపల్లి, శాలిగౌరారం, నల్లగొండ, కన్నెగల్,

సూర్యాపేట జిల్లా : పెన్‌పహాడ్, అనంతగిరి, పాలకవీడు, ఆత్మకూర్ ఎస్

వార్త

సంప్రదించ వలసిన చిరునామా

జె. వెంకట రత్నం

రీజినల్ మేనేజర్

సెల్ : 8008003364